
గోపీచంద్

పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా

ప్రేన్ క్లే



గోపీచంద్

పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా

(స్క్రీన్‌ప్లే)

గోపీచంద్ ఆర్ట్స్, హైదరాబాదు.

పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా

Pandita Parameswara Sastry Veelunaama
(Screen Play)

Novel writer: Late Gopi chand

Screen Play writer : D.V. Narasaraju

First Print : December, 1994.

Cover Design: Chandra.

Price: Rs. 25/-

Computerised Type Setting at :

Sai Communications
Khairatabad, Hyderabad.
Phone: 315353

Printerd at :

Anupama Printers,
Santi Nagar, Hyderabad.

For Copies
Navodaya Publishers,
Karl Marks Road, Vijayawada - 2

Publishers:

Gopichand Arts
No: 102, Siddartha Apartments
Road No:1, Castle Hills, Hyderadad - 500 457.
Phone: 220521.

నివాళి



Late Gopi Chand

జననం
1910

అమరం
1962

పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా
(స్క్రీన్‌ప్లే)

పాత్రలు	పాత్రధారులు
పరమేశ్వరశాస్త్రి	-శ్రీ జె.వి. సోమయాజులు.
కేశవమూర్తి	-శ్రీ సాయిచంద్.
సుజాత	-కుమారి రేణుక.
సీమంతం	-శ్రీ రామ్‌గోపాల్.
శారద్వతుడు	-శ్రీ యాదగిరి.
రాధారమణ	-శ్రీ రంగారావు.
కరటకశాస్త్రి	-శ్రీ జి.ఎస్. రామారావు.

నిర్మాత	స్క్రీన్‌ప్లే	దర్శకత్వం
శ్రీమతి ప్రమీలాదేవి	శ్రీ డి.వి. నరసరాజు.	శ్రీ సాయిచంద్

కెమెరా	కూర్పు	ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
శ్రీ ఆర్. కె. రాజు	శ్రీ ఎం. ఆర్. లీ.	శ్రీ పి.వెంకటరాజు.

ఎందుకీ ప్రయత్నం?

ఒక ప్రసిద్ధ రచయిత నవలను మరో విశిష్ట సినిమా రచయిత స్క్రీన్‌ప్లే, మాటలు రాయడం కొత్తకాకపోయినా అరుదుగానే భావించవచ్చు. అందుకే ఈ స్క్రీన్‌ప్లే స్క్రిప్టును ప్రచురిస్తే- దర్శకులకు మార్గదర్శకంగా వుంటుందన్న ఉద్దేశంతో దీనిని పుస్తకంగా తీసుకువస్తున్నాము.

ఆంధ్రదేశంలో అరుదైన రచయిత స్వర్గీయ గోపీచంద్, అలాగే సినిమా లోకంలో తనదైన బాణీని ఇన్ని సంవత్సరాల నుంచి నిలబెట్టుకుంటూవస్తున్న రచయిత శ్రీడి. వి. నరసరాజు. ఇద్దరు ప్రముఖ రచయితల కలయికే"పండిత పరమేశ్వర శాస్త్రి" స్క్రీన్‌ప్లే స్క్రిప్టు. సహృదయులైన పాఠకులు, వర్ధమాన రచయితలు, దర్శకులు దీనిని ఆదరిస్తారని ఆశిస్తున్నారు.

గోపీచంద్ ఆర్ట్స్
హైదరాబాద్.

కవి సమ్రాట్ విశ్వనాథవారి దృష్టిలో ....

గొప్ప గోపీచంద్

ఒక మర్యాదను కలిగిన కులమున పుట్టుటయె గొప్ప గోపీచంద్
ఒక మంచి వంశమందున జనియించుట మరియు గొప్ప గోపీచంద్
ఒక గొప్ప తండ్రి కడుపున పుట్టుట యింకొక్క గొప్ప గోపీచంద్
ఒక గొప్ప చదువు చదువుట మరియు నదృష్టమ్ము నువ్వె గోపీచంద్

మరియును నా వెంబడి బడి యూహకలిగియుంట గొప్ప గోపీచంద్
పరమ రహస్యమ్ములు తెలుసుక మెలగుట యది గొప్ప గోపీచంద్
అరయగ చదువునకు దగిన యుద్యోగము సేత గొప్ప గోపీచంద్
మరి యుద్యోగము లోపల పాడి చెడమి గొప్ప గోపీచంద్

న్యాయపతిని చరియించుచు జీవితమున నడక గొప్ప ఓ గోపీచంద్
సాయము చేయుచు మిత్రుల కెంతే బ్రదుకుటయు గొప్ప ఓ గోపీచంద్
ధ్యేయము మరవక యెప్పుడు సూటిక నడచుటయు గొప్ప ఓ గోపీచంద్
మాయురె యనిపించుకొనుచు నలుగురిలో నుంట గొప్ప ఓ గోపీచంద్

పె మతముల వారికి కీడును జేయమి గొప్ప ఓయి గోపీచంద్
మరియాద యిచ్చి పుచ్చుక బ్రదుకుట గొప్పోయి గోపీచంద్
వెపక ధర్మపు త్రోవను నడచుట అది గొప్ప ఓయి గోపీచంద్
చచి యొకమాటమీదను నిలుచుట గొప్పోయి గోపీచంద్

తనబాసలోన గ్రంథమ్ములు వ్రాయుట గొప్పయోయి గోపీచంద్
జనులకు బ్రదుకు రహస్యము బోధించుట గొప్పయోయి గోపీచంద్
ఘనములు రహస్య విషయమ్ములు తెలియుట గొప్పమోయి గోపీచంద్
తనకు తెలిసినది చక్కని బాస వచించుటయు గొప్ప గోపీచంద్.

\- కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ

ఆచార్య నారాయణరెడ్డి అక్షర చిత్రం

మాట్లాడేమౌని

"కన్నీళ్ళు నా హృదయాన్ని కడిగి శుభ్రం చేస్తాయి.
నవ్వులు నన్ను సహచరులకు సన్నిహితుణ్ణి చేస్తాయి."
అన్నాడు ఖలీల్ జిబ్రాన్ కవి ఆనాడు.
అన్నా! నీవు దాన్ని సార్థకం చేశావు నేడు.

కృతుల్ని కన్నీటిలో అద్ది తీశావు
బ్రతుక్కి నవ్వుల రవ్వల హారం వేశావు
ఊహకంటె ఉత్తాలంగా, భావనకంటె విశాలంగా
ఉండడ మెలాగో అక్షరాలా రుజువు చేశావు.

నక్షత్రాల కళ్ళు మిల మిలా మెరుస్తున్నప్పుడు
నంది వర్ధనం పూలు గలగలా నవ్వుతున్నప్పుడు
నాకు స్ఫురిస్తుంది నీ మూర్తి.

నడిమి తరగతి సమాజం నడక తెగిపోయినప్పుడు
జడివట్టిన జీవితాలు ముడుచుక పోయినప్పుడు
నాలో ధ్వనిస్తుంది నీ ఆర్తి.

మాట్లాడే మౌనివిగా మాతో కొన్నాళ్లు తిరిగావు
మళ్లీ బోధివృక్షం కిందికే చల్లగా వెళ్ళిపోయావు.

- డా. సి. నారాయణరెడ్డి.

న్యాయమూర్తి ఆవుల స్మృతి పథంలో............................

తమసో మా జ్యోతిర్గమయ

వెలుగును వెతకడమే గోపీచంద్ జీవితాశయం. కాంతిని ప్రసరించడమే గోపీచంద్ జీవిత కార్యక్రమం. జీవించినన్నాళ్ళు నిశిత జిజ్ఞాసతో, సత్యాన్ని వెతుకుతూనే ఉన్నాడు. ఊపిరున్నంతవరకు తాను నమ్మిన సత్యాన్ని, వెన్నెలజల్లుగా వెదజల్లుతూనే ఉన్నాడు. ఆలోచించడానికి వెరిచే మావులలో ఆలోచనలు రేకెత్తిస్తూనే ఉన్నాడు.

'ఎందుకు' అన్న ప్రశ్నను, కన్నతండ్రి కవిరాజు అంకపీఠాన తెలుసుకున్నాడు. అందుకు సమాధానాలను అన్వేషించే హేతువాదపటిమ మానవేంద్రనాథ్‌రాయ్ అడుగుజాడల్లో అలవరచుకున్నాడు. తత్ఫలితంగా గోపీచంద్ నిత్యసత్యాన్వేషి అయినాడు. ఈ అన్వేషణలో మానవుణ్ణి, మానవ ప్రకృతిని, మానవ ప్రయత్నాన్ని, మానవ చరిత్రను, అంతరాంతరాల్లోకి దిగి పరిశీలించాడు. విశ్వగమనాన్ని విమర్శనాత్మకంగా సమీక్షించాడు.

ఈ జిజ్ఞాసామార్గాన పయనించి, పయనించి, గోపీచంద్ కొన్ని మజిలీలు చేరుకున్నాడు. విశ్వకర్మ ఒకాయన ఉన్నాడని తెల్సుకున్నాడు. మరణం పిమ్మట తిరిగి జీవించటం ఉన్నదని నిర్ధారణ చేసుకున్నాడు. అంతటితో గోపీచంద్ గమ్యస్థానం చేరాడని అనలేము. జీవించేవుంటే ఆపయనంలో ఇంకెన్ని సోపానాలు ఆరోహించేవాడో మరి!


గోపీచంద్ వ్రాసిన ప్రతిపదంలోనూ ఈ జిజ్ఞాస, ఈ అన్వేషణ కనిపిస్తూనే వుంటుంది. రమ్యాతి రమ్యాలైన ఆయన వచనరచనా రూపాలకు, నిష్ణాతమైన ఆయన కథాకథనశిల్పానికి, జీవంపోసినది, ఆయన ప్రతి అణువులోను స్పందించిన ఈ జిజ్ఞాసాతృష్ణే.

గోపీచంద్ పాఠకులు ఏకీభవించక పోవచ్చును. కాని ఆయన ప్రసరించిన భావతరంగాలతో ఉత్తేజితులవుతారు. ఆలోచనాపరులవుతారు. పర్యవసానంలో పాఠకులు జిజ్ఞాసాపరులవుతారు. గోపీచంద్ ఆకస్మిక మరణంలో ఒక మధుర స్వప్నం భంగమయినట్లయింది. ఉదాత్తము ఉత్తేజకరమైన ఒక మహదానుభూతి మధ్యలో భగ్నమయినట్లయింది. గోపీచంద్ మధురస్మృతికి ప్రేమతో, కృతజ్ఞతతో అందిస్తున్న నీరాజనమిది.

-ఆవుల సాంబశివరావు.









Just a Minute please...

Gopi Chand needs no special introduction. He was a glittering star that raised over the firmament of Telugu literature. He rose on the areana of out literature as a writer, novelist, dramatist, essayist, cine script writer, broadcaster, publicist and move director of outstand creative talent unrivalled for the splendour of his romantic imagination.

He produced stupendous works and all of them are marked by depth of thought, which held the minds of all Telugu people spell bound in adminiration and awe. he was a philosopher, thinker and mystic rolled into one. What shankara Bhagavatpada to Hinduism , Gopichand is to Telugug literature.

By keen social perspective, profound understanding and deep insight, he set up a model in thinking and brought a revolution in the monds of intellectuals, his, thought-provoking doubts probed into every sphere of human activity and enriched man's creative personality. he was a conglemoration of dunamic ideas. Many faiths and philosophies merged in his personality.

Tolerance is the cornerstonce of his philosophy of thought and action. Synthesis, in the matter of religion is his key note which

ultimately led him to synoptio vision. He introduced Philosphy to the streets. Reading him is a rich and rewarding experience.

The hiatus caused by his untimely death cannot be filled easily. However the roots of his throughts and the spitit of his struggle should not fade away from the eesthetic world.

"Gopichandism" must open new channels of creative expression to the awakening minds of India. It should be mouth-piece of all problems that are confronting everyday in life, literature and other fine arts, to suit modern conditions on a rational war of thought.

To re-model society, in the best interest of man, a cultutal revolt and revolution in thought is prime need today. For the scial welfare or " Lokasamgraha" the common man should be provoked; by inclucating him, educating him nourshing him and admonishing him to such an extent, that he must aware of himself and realise what he wants and what not.

పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా

Scene.1

కేశవమూర్తి ఇల్లు. రాత్రి సుమారు పది గంటలు

సుజాత వంట ఇంట్లోసామాన్లు సర్ది పైటకు చేయి తుడుచుకుంటూ హాల్లోకి వస్తుంది.

తెల్లకాగితాలు వున్న పాడ్ - కలమూ తీసుకొని - భర్త వద్దకు వస్తుంది!వాళ్ల కుమారుడు - పరమేశ్వర్ (Age 4 or 5 years) మంచం మీద నిద్రపోతున్నాడు.

కేశవమూర్తి కూర్చుని - ఏదో ఆలోచిస్తున్నాడు

సుజాత: చెబుతారా? వ్రాస్తాను!

కేశవ: చెబుతాను!కూర్చో! (She sits) ఉదయం ఎంతవరకు వ్రాశాం!

సుజాత: (refers into the papers) చెబుతుంది. No Sound Commentary voice : (Kesavamurthi dictates and she begin to write. No sound is heard)

Voice: కేశవమూర్తి ప్రసిద్ధ నవలా రచయిత. ప్రస్తుతం ఒక నవల వ్రాస్తున్నాడు. అతను చెప్పుకుపోతుంటే - అతని భార్య సుజాత వ్రాసి పెట్టడం - వాళ్లకు రివాజు.

కేశవమూర్తి ఏ రాజకీయ పార్టీకి చెందిన వాడూ కాదు. ఏ పార్టీతో పూర్తిగా ఏకీభవించలేడు కూడాను!

దేశంలో అతనికి చాలా మంది అభిమానులున్నారు. అందువల్ల అతని పుస్తకాలు చాల ఎక్కువే అమ్ముడుపోతాయ్.

Out bloe voice of the postman -"సార్! టెలిగ్రాం!"

Sujatha gets up and goes out.

Cut to

Exterior.

Sujatha comes out of the house. Post man gives the Telegram. She signs. The postman goes away. She turns to go in - opening the telegram.

Cut to

Interior.

కేశవమూర్తి: ఎక్కడ నుంచి సుజాతా?

సుజాత: ధవళేశ్వరం నుంచి (?)

కేశవమూర్తి: ఏమిటి?

సుజాత: నాన్నకి సుస్తీగా ఉందట!

కేశవమూర్తి: అలాగా! (getsup) (auxiously)

Cut to

2. పరమేశ్వర శాస్త్రిగారి ఇల్లు

Open on పరమేశ్వర శాస్త్రి - lying unconscious on the cot - examined by the doctor. కరటక శాస్త్రి, సీమంతం and one or two servants anxiously looking at the doctor and the patient.

Commentary voice:

కేశవమూర్తి మామగారు - పండిత పరమేశ్వరశాస్త్రి గారు - సుజాత కన్నతండ్రి కాదు! పెంపుడు తండ్రి! ఆయన వివాహం చేసుకోలేదు.

అనాథ బాలిక అయిన సుజాతను దగ్గరకు తీసి - పెంచి పెద్దదాన్ని చేశారు.

కాని - తనకు ఇష్టం లేకుండా - ఆమె కేశవమూర్తిని - ప్రేమించి - పెళ్లి చేసుకున్నందుకు - ఆమెను ఇంట్లోనుంచి వెళ్లగొట్టేశాడు!

Cut to

3. కేశవమూర్తి ఇల్లు. (Continue)

(కేశవమూర్తి & సుజాత)

కేశవ: ఎవరు ఆ టెలిగ్రాం ఇచ్చింది?

సుజాత: (hesitating) సీమంతంగారు.

కేశవ: ఎవరి పేర ఇచ్చాడో?

సుజాత: నా పేర!

కేశవ: మరి ఎప్పుడు ప్రయాణం?

సుజాత: ఈ రాత్రికి బండి లేదుగా! ఉదయమే వెళ్లవలసి ఉంటుంది!

కేశవ: నన్ను కూడా రమ్మంటావా?

సుజాత: (Her voice only) (ఈయన వస్తే - అక్కడ ఏం అవమానం జరుగుతుందో!) ఎందుకులెండి! Telegramలో పెద్ద ప్రమాదం ఉన్నట్టు ఏమీ లేదుగా! ముందు నేను వెళ్లి అక్కడ పరిస్థితులను బట్టి ఉత్తరం వ్రాస్తాను. అంత అవసరం అయితే అప్పుడు వద్దురుగాని!

కేశవ: అలాగే.

Cut to

4. పరమేశ్వరశాస్త్రి ఇల్లు (Continue)

- Sastri still unconscious.

(Doctor, కరటక శాస్త్రి & సీమంతం)

(Finishing examination)

Doctor: ఇంకా మన స్పృహలోకి రాలేదు.

(writing the prescription)

కరటక: (ఆదుర్దాగా) ప్రమాదమేమీ లేదుగదా!

డాక్టర్: రెండు మూడు రోజులు గడిస్తేగాని చెప్పలేం!. (Prescription ఇచ్చి) ఈ మందులు తీసుకువచ్చి అందులో వ్రాసిన ప్రకారం వాడండి!

కరటక: చిత్తం! (Doctor goes out)

సీమంత: ఇలా ఇవ్వు. మందులు పట్టుకువస్తాను. (takes the prescription and moves to go)

కరటక: ఇదుగో సీమంతంగారూ! (going to turn) అమ్మాయి గారికి telegram ఇచ్చారా?

సీమం: ఇచ్చానని చెప్పానుగా! ఎందుకంత అనుమానం?

కరటక: ఎందుకంటే? మొదట Telegram ఇద్దామంటే, ఏమన్నారు?" ఇప్పుడు వాళ్లు వచ్చి చేసేదేముంది" అన్నారు.

సీమంత: అవును అన్నాను. "కాదు. గట్టిగా Telegram ఇచ్చి తీరాలి" అన్నావు. ఇచ్చాను.

(కరటక శాస్త్రి goes back to Sastri) (He goes out)

Cut to

5. కేశవమూర్తి ఇల్లు.

Morning - Kesavamurthy is hawing his shave outbloe voice of సుజాత is heard on him and he reacts relevently.

సుజాత Voice: మీకు హోటల్ భోజనం పడదు. పనిమనిషితో చెప్పాను. అది అన్నమూ, కూరా వండిపెడుతుంది.

కేశవ: మరి, చారో?

voice: దానికి చారు పెట్టడం చేతగాదు. (ఒకవేళ పెట్టినా మీరు తాగలేరు!) అంతగా కావాలంటే అణా బేడో దానికివ్వండి. హోటల్ నుంచి తెచ్చిపెడుతుంది.

కేశవ: అలాగే! (again begins to shave) He stops shaving - hearing sujatha voice-

Voice: ఇదుగో చూశారా! పచ్చళ్లన్నీ ఇక్కడ ఉన్నాయ్!

Cut to

(వంట బీరువాలో పచ్చడి సీసాలు. Sujathas hand showing one by one)

Voice: ఇది ఆవకాయ. ఇది గోంగూర. ఇది చింతకాయ

మీదసలే వేడి శరీరం! ఆవకాయ, గోంగూర ఎక్కువ వాడకండి!

on కేశవమూర్తి whos stops shaving & listen. అలాగే! మీరు వాడుకోడానికి వీలుగా చింతకాయ పచ్చడి చిన్న జాడీలో పెట్టి టేబుల్ మీద పెట్టాను.

on కేశవమూర్తి Voice: చిన్నజాడి is kept on the Table by her hand వాడుకుని జాడీ మూత పెట్టడం మరచిపోయేరు! బూజు పట్టిపోతుంది.

కేశవ: మూతలు పెట్టే బాధ్యత ఆ పనిమనిషి మీద పెట్టి వెళ్లగూడదూ!

Voice: దానికీ చెప్పాను లెండి. మీరు కూడా కాస్త జాగ్రత్తగా ఉండడం మంచిది కదా!

కేశవ: నిజమేలే! (again begins to shave)

Cut to

Kesavamurthy having his bath - in the bath room

కేశవమూర్తి సబ్బుతో ఒళ్లు ముఖం రుద్దుకుంటుండగా

voice: పాలవాణ్ణి తగ్గించి పొయ్యమన్నాను. వాడు ఒప్పుకున్నాడు. వాడు వచ్చినప్పుడు కాస్త దగ్గర ఉండి పోయించుకోండి. వినబడుతోందా?

కేశవ: వినబడుతోంది.

Voice: కాస్త కనుమరుగైతే వాడు నీళ్లు కలుపుతాడు.

కేశవ: అవును కలుపుతాడు.

voice: పడుకోబోయే ముందు ఒక కప్పు పాలు తాగి పడుకోండి. మరచిపోకండేం?

కేశవ: మరచిపోను.

voice: మిగిలిన పాలల్లో పనిమనిషి తోడంటు వేస్తుంది. పెరుగు ఎక్కువ వాడుకోండి.

కేశవ: (with face full of soap) పెరుగు మీద మీగడ తియ్యొద్దని చెప్పావా?

voice: చెప్పాను. మీకు మీగడంటే ఇష్టం కదా. చెప్పకుండా ఎలా ఉంటాను.

Cut to

Bed room కేశవమూర్తి టవల్‌తో తల తుడుచుకుంటూ రూమ్‌లోకి వస్తూంటాడు.

Voice: చెప్పడం మరచిపోయాను. (He stops and listens)

(స్కూలు విడిచిపెట్టగానే) సరాసరి ఇంటికి రండి (Studioలో పని అయిపోగానే)

మీరు ఇంట్లో సమయానికి లేకపోతే పనిమనిషి పాలవాడు తిరిగి వెళ్లిపోతారు.

మూర్తి: అలాగే!

(on మూర్తి combing his hair) బైటికి వెళ్లేటప్పుడు తలుపులు జాగ్రత్తగా తాళంవేసి వెళ్లండి. ఎవరినీ నమ్మే రోజులు కావు.

Cut to

voice: ఇదుగో తాళమూ, తాళం చెవి ఇక్కడ పెడుతున్నాను! (one hand puts the lock & key on a tea poy)

తాళం నొక్కితే పడుతుంది (Shon action)

Cut to

Kesavamurthy combing his hair - in front of the mirror

voice: తాళం చెవి లోపల పెట్టి తాళం నొక్కకండి. కొంపతీసి!

కేశవమూర్తి: నొక్కను.

Cut to

Sujatha comes to Kesavamurthy who is sitting and thinking-

సుజాత: ఏమిటి ఆలోచిస్తున్నారు? చిన్నపిల్లవాడికి చెప్పినట్టు చెప్పిపోతున్నానని కోపం వచ్చిందా?

మూర్తి: అబ్బే! కాదు. ఇవన్నీ ఎంతవరకు జ్ఞాపకం ఉంటయ్యా అని....

సుజాత: జ్ఞాపకం ఉన్నవి ఉంటయ్! లేనివి లేవు. దాని కోసం శ్రమపడకండి

రైలుకి వేళవుతోంది. త్వరగా కానివ్వండి.

(She goes to a side)

5 (a). A shot of a running train

Sujatha sitting near a window of the compartment - Her son sleeping with his head in her lap -

6. Kesavamurthy's house

Kesavamurthy sitting in an easy chair in the hall - near a window, lost in thoughts. An open book in on his chest.

పనిమనిషి వస్తుంది.

పనిమనిషి: ఇవాళ కూరేం చెయ్యమంటారు అయ్యగారు?

మూర్తి: (ఉలిక్కిపడి సర్దుకుని) నీ ఇష్టం వచ్చింది చెయ్.

పనిమనిషి: అమ్మగారు రోజూ ఆకుకూర చెయ్యమన్నారండి.

మూర్తి: అలాగే చెయ్!

పనిమనిషి: మరి చిల్లర డబ్బులు ఇవ్వండి. బజారుకు పోయి తెస్తా.

మూర్తి: (Purse తీసి) ఎంత ఇవ్వమంటావు?

పని: ఎంతో నాకు మటుకు ఏం తెలుసుండి!..... ఒక పావలా ఇవ్వండి. మిగిలితే ఏడకి పోతాయ్. తెచ్చి మీకే ఇస్తా.

(He gives She takes & goes out. Murthy relaxes in the easy chair & falls in to a thinking mod - Flash back.

voice on his face: దాదాపు పది పదిహేనేళ్ల క్రితం వాళ్ల స్వగ్రామంలో

7. Kesavamurthy's House: (Exterior & Interior) (Day)

Exterior: సీమంతం comes walking and standing in front of the house - calls -

సీమంతం: కేశవమూర్తిగారూ!

Interior

కేశవమూర్తి Looking out -

కేశవ: ఓ! సీమంతం. రా! రా!

సీమంతం: (comes in)

కేశవ: కూర్చో. (Both sit)

సీమంతం: నా నవల చదివారా?

కేశవ: ఆ! చదివాను. (takes out a manuscript)

సీమంతం: తప్పులేమైనా ఉంటే దిద్దమన్నాను. దిద్దారా?

కేశవ: అంత దిద్దవలసిన తప్పులేవీ లేవుగాని, ఎందుకు నాకు అంకితమిచ్చావు? నే నంత పెద్దవాణ్ణికాదే!

సీమంతం: అని మీరు అనుకోవచ్చు. మేము మీ శిష్యులమని సగర్వంగా పది మందిలో చెప్పుకుంటాం.

(giving him the manuscript)

కేశవ: నాకు అంకితమిచ్చిన పద్యాలు చదివాను. అన్ని మంచి గుణాలు నాలో లేవే!

సీమంతం: మీ మంచితనం మాకు తెలుస్తుంది, మీకేం తెలుస్తుంది! మీ మీద నాకున్న గౌరవం, అభిమానం ఈ విధంగా వ్యక్తపరుచుకున్నాను. మీరు దీవిస్తే దీన్ని వెంటనే అచ్చుకి ఇచ్చేస్తాను.

కేశవ: అలాగే!

8. శారద్వితుని ఇల్లు

గదిలో శారద్వతుడు చాప మీద కూర్చుని ఉంటాడు. ముందు వ్రాత బల్ల ఉంటుంది. అతను అంగవస్త్రం కట్టుకుని ఉంటాడు. బనియన్ ఉంటుంది. సోడాబుడ్డి కళ్లద్దాలు ఉంటాయ్.

అతని చుట్టూ పుస్తకాలు ఉంటయ్. కిటికీలలో, అలమరలలో, గోడ మూలల్లో ఎక్కడ చూచినా పుస్తకాలే. పొత్తులు, పొత్తులుగా - దొంతర్లు దొంతర్లుగా పేర్చబడి ఉంటాయ్.

అతను ఒక ఇంగ్లీషు గ్రంథం చదువుతూ అందులోని పాయింట్స్ వేరే కాగితాల మీద కాపీ చేస్తుంటాడు.

As you open on him - commentary starts

Voice: ఈయన పేరు శారద్వతుడు. ఈయన పుస్తకాలు తెగ చదువుతాడు. అహర్నిశలు చదువుతాడు.

చదవింది చదివినట్టు పుస్తకాలుగా వ్రాసేస్తాడు. అంటే చదివింది జీర్ణించుకోడు.

కొన్ని కోళ్లు సజ్జలు తిని సజ్జలే విసర్జిస్తయ్. అంటే తిన్నది జీర్ణం కాదన్నమాట. ఈయనా అదే రకం.

Cut to

8 (a) ఆ ఊళ్లో ఒక మంటపంలో కూర్చుని శారద్వతుడు పెద్ద ఇంగ్లీషు పుస్తకం చదువుతుంటాడు. అతని ముందు ఒక అరడజను మంది కుర్రవాళ్లు కూర్చుని ఉంటారు.

ఒక కుర్రాడు: మాస్టారు పెద్ద పండితులురా!

2 " : పండితులు చాలా చిన్నమాట. He is a great scholoar! Philospher' వేదాంతి.

కుర్రాడు: అదేం పుస్తకం మాస్టారూ!

శార: ఇది గొప్ప వేదాంత గ్రంథం. వేదాంతాన్ని గురించి నేనొక గొప్ప గ్రంథం వ్రాశాను. త్వరలో అచ్చవుతుంది. ప్రపంచంలో కదిలేదీ, కదలనిదీ ఈ రెండే ఉన్నయ్యని మన పూర్వులు అనుకున్నారు.

ఇప్పుడు నేను కదులుతూ - కదలనిది" "కదలకుండా కదిలేదీ" అని మరి రెండున్నయ్యని కనిపెట్టాను.

తతశాస్త్రానికి ఇది నేను చేసిన సరికొత్త Contribution!

(ఒక కుర్రవాడు అతనికి సాష్టాంగ నమస్కారం చేస్తాడు)

8 (b) Street or tank bund on beirts of the town Kesavamurthy is walking along the street or tank bund'

He hears a voice calling him.

"కేశవమూర్తిగారూ! కేశవమూర్తిగారూ! He stops & both back. శారద్వతుడు comes to him.

శార: నేను మీ కిచ్చిన నా నవలా రాజాన్ని చదివారా?

కేశవ: చదివాను.

శార: దానిపై మీ ఉద్దేశమేమిటి?

కేశవ: ఆ పుస్తకం గ్రాంథికవాదులకి గాని పండితులకిగాని చూపకపోయారా? నాబోటి అనర్హుడు ఏం అభిప్రాయం ఇవ్వగలడు!

శార: నా పుస్తకము గ్రాంథికవాదులకు గాని, పండితులకుగాని చూపవలసిన పనే లేదు. అందులో వాళ్లు ఒక్క వ్యాకరణ దోషం కూడా పట్టుకోలేరు.

(గర్వంగా) శారద్వతుని voice ఈయనకి భార్య మీద కంటె వ్యాకరణం అంటే మక్కువ ఎక్కువ.

అది మీ కెందుకిచ్చానంటే, మీరు వ్యావహారికంలో వ్రాస్తున్నప్పటికీ - మీరు రస హృదయులనే ఉద్దేశంతో ఇచ్చాను.

కేశవ: నా పట్ల మీకున్న సద్భావానికి కృతజ్ఞుణ్ణి.

శార: (అదోరకంగా తనలో తాను నవ్వుకుంటాడు)

They walk away -

9. కేశవమూర్తి ఇల్లు (ధవళేశ్వరం)

రాధారమణ Comes & Calles కేశవమూర్తిగారూ! అంటూ లోపలికొస్తాడు.

Hallలో కేశవమూర్తి కూర్చుని వుంటాడు.

కేశవ:- రండి రాధారమణగారూ! ఏమిటి, పొద్దున్నే ఇలా వచ్చారు. కూర్చోండి.

రాధా:- (sit) అబ్బే ఏంలేదు. ఇలా వెళ్తూ వెళ్తూ చూసిపోదామని వచ్చాను. అన్నట్టు... మీ సవతి తల్లిగారి పేరు రంగమ్మగారు కదూ...

కేశవ:- అవును!

రాధా:- వున్నారా ఇంట్లో... కాస్తపిలవండి!

కేశవ:- పిన్నీ!

OB Voice:- ఆ... వస్తున్నా...

రంగమ్మ:- (Comes)

రాధా:- నమస్కారం రంగమ్మగారూ! ఏమీలేదు... నేను దంపుడు బియ్యం కొట్టు పెట్టాను. (giving her a sample in a pocket) ఇది లాభంకోసం పెట్టింది కాదు. ప్రజల ఆరోగ్యంకోసం పెట్టింది. ముఖ్యంగా బి విటమిన్ లోపాన్ని నివారించడానికి పెట్టింది. మీరు వాడడమే కాకుండా చుట్టుపక్కలవాళ్ళకూడా చెప్పాలి... ఏమంటారు?

రంగ:- అలాగే...!

(కేశవమూర్తి sister వచ్చి తల్లివెనుక నిలబడుతుంది)

రాధా:- మీ చెల్లెలు కదూ?

కేశవ:- అవును...

రాధా:- ఏం చదువుతున్నావమ్మా...?

Sister:- స్కూల్ ఫైనల్

రాధా:- Very good. నువ్వు కూడా దంపుడు బియ్యం ప్రాశస్త్యాన్ని గురించి మీ స్కూల్లో అందరికీ చెప్పి ప్రచారం చేయాలి... ఏమంటావ్?

Sister:- (మాట్లాడదు... both mother and daughter go in)

రాధా:- ఆ... అన్నట్టు మర్చిపోయాను. వచ్చే ఆదివారం ఒక చిన్న సన్మానసభ ఏర్పాటు చేస్తున్నాను. కె.ఎస్.బెనర్జీ అని... బెంగాలిలో... పెద్ద కవి. అతన్ని సన్మానించడంకోసం చిన్న టీపార్టీ ఇస్తున్నాను. చందాలు ఇచ్చినవాళ్ళదగ్గర తీసుకుందాం. మిగతా ఖర్చు మనమే భరిస్తాం. ఏమంటారు...?

కేశవ:- అలాగే! (జేబులోనుంచి తీసి) ఈ ఐదు రూపాయలూ వుంచండి. నా వాటా చందా.

Sister sees the window)

రాధా: ఎందుకూ?

కేశవ: ఫరవాలేదు... (రాధారమణ takes it).

(as if reluctèontly)

9a.Dining room

కేశవమూర్తి భోజనం చేస్తుండగా

Open on sister!: అన్నయ్యా! ఈ రాధారమణగారు ఇలా సన్మానాలకని చందాలను వసూలుచేసి కొంత మిగుల్చుకుంటాడటగా!

కేశవ: నిజమా?

Sister: మాస్కూల్లో అందరూ చెప్పుకుంటారు. మీలాంటివాళ్ళతో తిరిగి తనూ పెద్ద మేధావిననిపించుకోవాలని పెద్ద ఫోజులు పెడతాడు.

కేశవ: కావచ్చు... ఎంత డబ్బు సంపాదించినవారికైనా తెలివిగల వాణ్ణనిపించుకోవాలని ఆశ వుంటుందేమో!

10. Street (ధవళేశ్వరం)

పురూరవుడు (aged about 30) walking hurried, in street with a wallet in hand.

అతనికి ఎదురుగా వస్తున్న ఒక మనిషి

'నమస్కారం పురూరవులుగారూ!

పురూ: నమస్కారం...

మనిషి: ఏమిటి! ఈమధ్య మీ వారపత్రిక కనబడడంలేదే!

పురూ: ఈరోజుల్లో వారపత్రిక నడపడమంటే మాటలనుకున్నావా! కాగితం ధర పెరిగింది. ప్రింటింగ్ చార్జీలు పెరిగిపోయాయి.

కేవలం సంఘానికి సేవ చేయాలనే పట్టుదలతో చేయడమేగాని

పత్రికలు నడపడం ఏటికి ఎదురీదడమే. ఏదీ... ఒక సిగరెట్టివ్వు.

(He takes a cigarette. lights it)

10a. A narrow street

A boy and girl (Teenagers)

పిల్ల తన ఇంట్లోంచి తొంగి చూస్తుంటుంది. పిల్లవాడు రమ్మని సైగచేస్తుంటాడు.

పిల్ల: అమ్మో ఎవరైనా చూస్తారు.

పిల్లవాడు: పార్కుదగ్గర వుంటాను. చీకటి పడింతర్వాత రా...

పిల్ల: అలాగే... (she goes in)

10b. పార్కులో Night

Boy will be waithing anxiously. The girl comes stealthy.

Boy hugs her and kisses her.

Suddenly they see పురూరవుడు. They are stunned.

పురూరవుడు: ఏయ్... యిదా మీరూ చేస్తున్నది...

పిల్లవాడు: మీకు దణ్ణం పెడతానండీ... ఎవరితో చెప్పకండి.

పిల్ల: మా నాన్నకి తెలిస్తే చంపేస్తాడండి. (ఏడుస్తూ)

పురూ: మీరు చేసేది తప్పుడు పని.

పిల్లవాడు: లేదండీ... మేమిద్దరం ప్రేమించుకున్నామండీ... పెళ్ళి చేసుకుంటామండీ...

పురూ: అదంతా నాకు తెలియదు. నాకు వందరూపాయలు ఇస్తారా. లేకపోతే మీ బండారమంతా బైటపెట్టి నా వారపత్రికలో

రాయమంటారా...

పిల్లవాడు: (Gives money) యిదుగోనండీ... (వందరూపాయలు ఇస్తారు)

పురు: మీ ప్రేమ వర్థిల్లాలి. (దీవించి వెళ్ళిపోతాడు)

11. పురూరవుని ఇల్లు.
(Open in పురూరవుని photo on the wall)

(కేశవమూర్తి comes)

పురూరవుని భార్య: రండి అన్నయ్యగారూ! కూర్చోండి...

కేశవ: ఎందుకమ్మా రమ్మని కబురుచేశావు... (Sits)

భార్య: యీయన సంగతి మాట్లాడ్డానికే రమ్మన్నానండీ...

కేశవ: ఏం... కొత్తగా ఏమైనా జరిగిందా?

భార్య: లోకానికి కొత్తగాదుగాని నాకు కొత్తేనండీ... వాళ్ళనీ వీళ్ళనీ బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేసి ఈయన సంపాదించే సంపాదన విషతుల్యంగా వుందండీ.

పిల్లలకు పెడుతున్నా, నేను తిన్నా అవినీతినే ముద్దలుచేసి తింటున్నట్లున్నది. (weeps tears)

కేశవ: మరేంచేద్దామమ్మా!

(The Children come to her from outside)

భార్య: పరువుగల వంశంలో పుట్టినదాన్ని. కాస్తో కూస్తో చదువుకున్నదాన్ని. ఈ ఏడుపుకూడు నేను తినలేను. పిల్లలకు పెట్టలేను బాబూ! (పిల్లలను దగ్గరకు తీసుకుంటుంది)

ఆ పత్రిక ఆపేయమని చెప్పండి. ఉంటే తింటాం. లేకపోతే పస్తులుంటాం.

కేశవ: నేను చెబితేమటుకు వింటాడా...

భార్య: చెప్పి చూడండి. మాకు మంచిరోజులుంటే వింటారు.

just then పురూరవ enters from outsides.

He looks at మూర్తి and his own wife also.

కేశవమూర్తి: (feels embarassed) (లేచి) పిల్లలను చూసిపోదామని వచ్చానోయ్.

పురూరవుడు: (కటువుగా) చూశావుగా ఇక వెళ్ళు...

కేశవ: నీతో ఒక విషయం మాట్లాడి వెళ్తాను.

పురూ: దేనిని గురించి...?

కేశవ: నీ పత్రిక గురించి...

పురూ: నువ్వేం మాట్లాడనక్కరలేదు. ముందు ఇక్కడినుంచి వెళ్ళు. (shows the door)

భార్య: ఏమిటండీ ఆ మాటలు... ఆయన నేను రమ్మంటేనే వచ్చారు.

పురూ: నోర్ముయ్...

కేశవ: నేనేమీ అనుకోనులేమ్మా! అతని మనసేమీ బాగున్నట్లు లేదు. మరోసారి వచ్చి మాట్లాడుతాను. (He goes away)

భార్య: ఇక ఈ కొంపలో క్షణం కూడా వుండను. పిల్లల్ని తీసుకొని నా పుట్టింటికి పోతాను. (she goes in taking the children)

పురూ: ఓరీ! కేశవమూర్తీ! నా పత్రిక వచ్చే సంచికలో చూడు... నిన్ను ఏకి పీకి ఉతికి ఝాడించి ఆరేస్తాను. (Goes in)

11a. కేశవమూర్తి ఇల్లు Flash back ends on

కేశవమూర్తి realaxing in his easy chair. He is disturbed by the voice of the servant maid.

అయ్యగారూ... (She comes with a bag with greenleaf) కేశవమూర్తి ఉలిక్కిపడతాడు.

పనిమనిషి: కాయగూరలు తెచ్చాను. ఇదిగోనండి చిల్లర.

కేశవ: అక్కడ పెట్టు...

పనిమనిషి చిల్లర బల్లమీద పెట్టి లోనికి పోతుంది.

12. Running train

Sujatha sitting near the window of the compartment. the child sleelping.

On sujatha face

Commentary: సుజాత తల్లిదండ్రులెవరో ఆమెకే తెలీదు. ఆమెను పెంచిన తండ్రి నర్సయ్య. ఆమెకి చెప్పినదానినిబట్టి (on నరసయ్య)

13. Flash back

A hut in a school compound. Inside the hut నరసయ్య gets up. His wife sleeping.

(నరసయ్యమీద) voice: నరసయ్య ఆ Schoolలో peon! (He hears the cry of a child)

He comes out of the hut and sees.

A child kept in a basket in the varandaw of the school

voice: కొన్ని రోజుల పసిపాపగా సుజాత నరసయ్యకు దొరికింది.

నరసయ్య: (ఆశ్చర్యంగా చూసి) ఏమే మాణిక్యం... (అని కేకవేసి పాపను బుట్టలోంచి తీస్తాడు.. ఈలోగా నరసయ్య భార్య మాణిక్యం లోపలినుండి వస్తుంది.

భార్య: ఎవరీ పాప?

నరసయ్య: ఎవరో ప్రపంచానికి తెలియగూడని కాన్పు కని తట్టలో పెట్టి ఇక్కడ పారేసిపోయుంటారు.

భార్య: (బిడ్డను తీసుకుంటూ) అట్ల ఎందుకనుకోవాలి...? మనకు పిల్లలు లేరని దేవుడే ఇచ్చిపోయాగేమో!

13 a. నరసయ్యగుడిసె బయట!

మాణిక్యం బిడ్డను సముదాయిస్తుంటుంది. పిల్ల ఏడుస్తుంటుంది.

నరసయ్య :- ఎందుకే పిల్లను అట్లా ఏడిపిస్తావ్!

మాణిక్యం:- నేను ఏడిపించానేంటి? ఎంత సముదాయించినా - గుక్కపట్టి ఏడుస్తావుంది.

నరసయ్య:- పిల్లల్ని పెంచడం నీకేం తెలుసే! నువ్వు పిల్లల్ని కన్నావా? పెంచావా? యిటివ్వు!(takes the child and the child keeps quits)చూశావా!నేనెత్తుకోగానే - ఏడుపు మానింది!

మాణిక్యం:- నిజమే! నీ చేతులో ఏదో మహిమ వుంది.

14. నరసయ్య యిల్లు

సుజాత is 4 years old now

She pickes up a vessel of water and drops it.

మాణిక్యం :- అయ్యయ్యో! నీకు దాంతో ఏంపని వచ్చిందే!(అని

మొట్టబోతుంటే)

నరసయ్య (వచ్చి) ఆ! ఆ! (పిల్లని ఎత్తుకొని) యిదుగో దాన్ని ఏమైనా అన్నావంటేనా? జాగ్రత్త!

అది గొప్పింటి బిడ్డే! దాని మొఖం చూస్తే తెలీడంలా? కర్మకాలి మనింట్లో పడ్డది. దాన్ని ఏమైనా అన్నావంటే పాపం చుట్టుకుంటుంది!

(He kisses her)

14) a. Night

నరసయ్య సుజాతను పక్కలో పండబెట్టుకుని - బడి వరండాలో పండుకుని ఉంటే - మాణిక్యం వచ్చి -"బయట చలిలో అదెందుకు! యిటివ్వు లోపల పండబెట్టుకుంటా! తీసుకోబోతే నరసయ్య ఫరవాలేదులేవే! అది లేకపోతే నాకు నిదురపట్టదే!కప్పుతాలే! (covers her with a cloth)

15) School compound లో Some function like school anniversary.

వేదిక మీద బల్ల- కుర్చీలు వుంటాయ్!

స్కూలు పిల్లలందరూ - కింద చాపలమీద కూర్చుని వుంటారు.

కుర్చీలమీద కొందరు పురప్రముఖులు కూర్చుని వుంటారు.

వేదికమీద - కుర్చీలో పరమేశ్వర శాస్త్రి గారు కూర్చుని వుంటారు.

Headmaster:- సోదర సోదరీ మణులారా! ఈ రోజు మా స్కూలు వార్షికోత్సవానికి- దయచేసిన మీకందరికీ స్వాగతం!

ఈ రోజు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ పండిత పరమేశ్వర శాస్త్రి గారికి మాస్కూలు యాజమాన్యం తరఫున మా తరఫున హృదయపూర్వక స్వాగతం చెబుతున్నాను. (claps)

పరమేశ్వర శాస్త్రిగారు పరమ నిష్ఠాగరిష్టులు! సదాచార సంపన్నులు వర్ణాశ్రమ ధర్మాలంటే - వారికి పరమవిశ్వాసం!

(పరమేశ్వర శాస్త్రి sees సుజాత -sitting alone with the other students)వారు సంస్కృతాంధ్రములందు మహా పండితులు! మన పూర్వ గ్రంధాలన్నీ వారికి కరతలామలకములు. వ్యాకరణ శాస్త్రంలో వారు నిధులు! గ్రంధావలోకనం అంటే వారికి పరమప్రీతి! వారి భాషలోనే చెప్పాలంటే -వారు " పదునారణాలగ్రాంధికవాది! (Insets of పరమేశ్వర శాస్త్రి looking at సుజాత a number of times)

అన్నిటినీ మించి - వారు ధార్మికులు! నవనీత హృదయులు.

వారిని ఉపన్యసించవలసిందిగా కోరుచున్నాను.(చప్పట్లు)

పర:-(getsup) పెద్దలకు నమస్సులు! పిన్నలకు ఆశీస్సులు! నేనిచటకు వచ్చినప్పుడు - మహోపన్యాసము చేయనలెనని యే వచ్చితిని!

కాని ఆకస్మికముగ నామనసేలనో వికలమైనది.(looks again at సుజాత)

(Inset of sujatha)

మహోన్యాసము చేయ - మనసిచ్ఛగించుటలేదు! ఈ పాఠశాలకు - వెయ్యిన్నూటపదహారు రూప్యములు విరాళముగ నిచ్చుటకు నిశ్చయించితిని! all clap)

(He again sees సుజాత) (inset of సుజాత)

అచ్చట నాసీనయై యున్న చిన్నారి బాలిక ఎవరో తెలిసి కొనుటకు కుతూహలముగా నున్నది!

(All look towards సుజాత)

Head master:- ఆ పిల్లపేరు సుజాత! అనాధ బాలిక!

శాస్త్రి :- (surprised) అనాధ బాలికయా?

Headmaster:- అవునండీ! మనస్కూలు బంట్రోతు నరసయ్యకు - కొన్ని రోజుల పసిపాపగా దొరికింది!

అతనే పెంచుతున్నాడు!

శాస్త్రి:- అటులనా! బాలికా యిటురమ్ము!

(Headmaster takes sujata to sastri)

Sastri:- (looks into her face with emotion) నరసయ్యకు అభ్యంతరములేకున్న ఈ బాలికను నేను పెంచుకొనియెదను.

Head master:- (surprise) శాస్త్రిగారూ! ఈ పిల్ల కులగోత్రములు తెలియవే!

Sastri:- అయిననేమి? (all are surprised) (to Narasaiah) ఏమి నరసయ్యా?

నీకేమైనా అభ్యంతరమా?

నరస:- అంతకంటేనా అయ్యగారూ! అసలు ఈ పిల్ల మా బోటి వాళ్ళయిళ్ళల్లో పెరగవలసిందికాదు బాబూ!

మీబోటి వారి యిళ్ళల్లో వుండవలసిన పిల్ల మొకంలో ఆకళచూడండి! అపరసరస్వతి!

మీలాంటి గొప్పోరు పెంచుకుంటానంటే కాదంటానా?

పరమేశ్వర శాస్త్రి సుజాతను ఎత్తుకుంటాడు అందరూ విస్తుబోతారు.

పరమేశ్వరశాస్త్రి - సుజాతను ఎత్తుకొని వేదిక దిగి నడచి పోతుంటే -

నరసయ్య, మాణిక్యం:- అయ్యగారు! అప్పుడప్పుడు వచ్చి బిడ్డను చూసుకుంటామండి!

పరమేశ్వర:- నిరభ్యంతరముగ!

He walks away with the child.

16) పరమేశ్వరశాస్త్రి యిల్లు

-శాస్త్రి & సుజాత sitting on a mat

శాస్త్రిగారు సుజాతకు చదువు చెబుతుంటారు.

" తల్లీ నిన్నుదలంచి - పుస్తకము చేతన్ బూనితిన్'

He makes her repeat.

కరటకశాస్త్రి sees & goes

Kitchen:-

కరటకశాస్త్రి విసుగ్గా వంట చేస్తుంటాడు.

పనిమనిషి :- ఏమిటి అయ్యగారు - చాలా కోపంగా వున్నారు.

కరటక:- కోపమా? పేదవాడి కోపం పెదవికి చేటు ఏంచెయ్యను? నాకర్మ! కులం గోత్రం తెలియని ఆ అనాధకు - వంటచేసి పెట్టమనిబ్రహ్మ నా నొసట వ్రాశాడు.

a) పరమేశ్వర శాస్త్రి**teaching** సుజాత

" శ్రీ కైవల్య పదంబు చేరుటకై...

సుజాత :- repeats.

నరసయ్యStanding in the doorway-

నరసయ్య: యిప్పుడీ చదువులెందుకు బాబూ! వానాకాలం చదువులు! పిల్లదానికి నాలుగు యింగ్లీషుముక్కలు నేర్పించండి!

శాస్త్రి :- ఆంగ్లము మ్లేచ్ఛభాష! దానివలన నేమి ప్రయోజనము! అందుననూ ఆడపిల్ల- వుద్యోగంబు చేయునా! వలదు! వలదు! అట్టి అభిప్రాయంబును నీమనంబున జొరనీయకుము!

నరసయ్య:-(goes away disappointed)

b) శాస్త్రి & సుజాత taking food

అరటి ఆకులలో భోజనం చేస్తుంటారు! కరటకశాస్త్రి వడ్డిస్తుంటాడు!

c) గదిలో శాస్త్రిగారు ఒక్కరే వుంటారు!

ఏదో ఆలోచించి -' కరటక శాస్త్రీ!' అని పిలుస్తారు.

OB voice: అయ్యా! వస్తున్నాను!

కరటకశాస్త్రి (comes) :- ఎందుకో పిలిచారు?

పరమేశ్వరశాస్త్రి :(అతనికి పదిరూపాయలు యిస్తాడు)

కరటక:- జీతం మొన్ననే యిచ్చారుగదా!

పరమేశ్వరశాస్త్రి:- జీతముగాదు! ప్రత్యేక పారితోషికం! సుజాత యీ యింటి ఆడపడుచు! ప్రాణసమానముగా - కంటికి రెప్పవలె కాపాడవలె!

కరటక:- చిత్తము! చిత్తము! - (పోబోతాడు)

పరమేశ్వ: బాలికనొకసారి నా వద్దకు పంపుము!

కరటక :- చిత్తం! చిత్తం! అమ్మా! సుజాతా!(goes out)

16 D. పరమేశ్వర శాస్త్రి ఏదో ఆలోచనలో వుంటారు. కరటకశాస్త్రి **Comes with** సుజాత

పరమే:- యిటు రమ్ము!(సుజాత comes to him)

పరమే:- నీకు ఆంగ్లము పఠించవలెనను వాంఛ యున్నదా?

సుజాత:- వున్నది!(అని తలవూపుతుంది)

పరమే:- (క్షణం ఆలోచించి) అదియే నీచిరకాల వాంఛితంబైన, అటులనే కానిమ్ము!(సుజాత is happy) (కరటక శాస్త్రిalso is happy)ఈ పట్టణమున బాలికలకు ప్రత్యేకముగ నొక ఉన్నత పాఠశాల కలదు. అందు ప్రవేశింపజేసెదను!

కరటక శాస్త్రి:- (సంతోషంతో) కడుంగడు - కాలానుగుణమైన నిర్ణయము!

16 E శాస్త్రి గారి యింటిముందు - ఎద్దుబండి నిలబడి వుంటుంది. సుజాత - కరటక శాస్త్రి బండిలోకి ఎక్కుతారు. సుజాత చేతిలో పుస్తకాలు వుంటాయి. బండి బయలు దేరుతుంది.

పరమేశ్వశాస్త్రి చూస్తూ నిలబడతాడు.

16 F రోడ్డువెంట ఎద్దు బండి వెడుతుంటుంది.

Sc.17. ఎద్దుబండి entering the compound with of the girsl highschool.

sujata gets down and goes with the school. (Atmosphere of the school with the other students)

The same cart is waiting in the compound sujatha now grow up 16 years comes and of the school along with her class mates.

on sits సుజాతా bye bye',

సుజాత:-Bye! Bye!(Sujatha gets into the cart. The cart starts.

18) పరమేశ్వర శాస్త్రియిల్లు. వంటయిల్లు

కరటక శాస్త్రి కూరలు తరుగుతుంటాడు. Now he is more aged సుజాత ప్రక్కన కూర్చుని వుంటుంది.

సుజాత! శాస్త్రిగారు,చిన్నప్పటి నుంచీ నాన్నగారి దగ్గరే వుంటున్నారా?

శాస్త్రి :- లేదమ్మా! నేను ఈ యింటికి వచ్చి 16-17 సంవత్సరాలయింది!

సుజాత:- అంతకు ముందు నాన్నగారికి ఎవరు వంటచేసిపెట్టేవారు?

శాస్త్రి:- అంతకు ముందు - సుందరమ్మ అని ఒక వితంతువు వండి పెడుతూ ఉండేదట ఆమె - మన స్కూలు హెడ్మాస్టర్ సంగమేశ్వర శాస్త్రి గారు లేరు వారి చెల్లెలట!

యింట్లో ఆయన భార్యకూ ఈ సుందరమ్మకు పడక

ఎవరో బ్రాహ్మలయింట్లో వంటచేసుకుని బ్రతికేదట!

ఆమె మీద జాలి దలిచి తనకు వంటచేసి పెట్టమని మినాన్నగారు ఆమెను యింటికి పిలిపించారట!

చాలా సంవత్సరాలు ఆమెగారు యీ యింటి వ్యవహారాన్నీ చూసేదట! మి నాన్నగారు గూడ ఆమెకు ఏలోటూరాకుండా ఎంతో గౌరవంగా ఆదరంగా చూసేవారట!

తరువాత ఆమె కెందుకో లౌకిక జీవితం మీద విరక్తి కలిగి - తన శేషజీవితం - భగవత్ సన్నిధిలో గడపాలని కాశీకి వెళ్ళిపోయిందట!

యీ వివరాలన్నీ - చుట్టుప్రక్కలవాళ్ళు చెబితే - విన్నానమ్మా!

(He gets up to cook)

Cut to

18)a. శాస్త్రి గారి యిల్లు

సుజాత almariahలో నుంచి ఏవేవో పాత పుస్తకాలు తీసి - చదువుతుంటుంది.

కరటక శాస్త్రి: అమ్మా! నాన్నగారు వచ్చేసరికి ఆలస్యమవుతుంది! నీవు భోజనం చేస్తావా?

సుజాత:- నాన్నగారిని రానివ్వండి.

కరటక:- ఏమిటి ఆ పుస్తకాలు...

సుజాత:- నాన్నగారు రాసిన పుస్తకాలు...

కరటక : (ఆరోజులలో) వారు చాలా గ్రంధాలు వ్రాశారు.

సుజాత: (చదువుతోంది ఒక్కొక్క పుస్తకం పేరు)

"ఓ అరసున్నా! నేడు నీవెట్టి దుర్గతి పాలైతివి!"

కరటక:- నాన్నగారు సంస్కృతాంధ్ర పండితులు!

"అరసున్నా అంటే - ఆయనకు అంత ప్రీతి!"

సుజాత:-(read) "వ్యాఖ్యానసహిత వసు చరిత్ర"

"గ్రాంధిక భాషా ఖండన ముండనలు"

కరటక:- (నవ్వి, ఆయనగారు కరుడు గట్టిన గ్రాంధిక భాషావాది!

(Seeing another book on the table)

శాస్త్రి:- యిదేం పుస్తకమమ్మా!(takes up)

సుజాత:- అది కేశవమూర్తిగారు వ్రాసిన నవల! చాలాబాగుంది శాస్త్రిగారూ!

శాస్త్రి :- ఆ! ఆ! కేశవమూర్తి గారిది ఈవూరే నమ్మా! మంచి రచయిత అనిపేరు!

కాని నాన్నగారికి - యివేవి నచ్చవు!

యివేగాదు! వ్యావహారిక భాషలో వ్రాసేవి ఏవీ నచ్చవు. జాగ్రత్త! చూస్తే కోప్పడతారు!

(శాస్త్రిగారి దగ్గు వినిపిస్తుంది)

అరుగో నాన్నగారు వస్తున్నారు.

(సుజాత hids the book of కేశవమూర్తి)

రా! రా! భోజనాలు వడ్డిస్తాను.(He goes in)

19) శాస్త్రి గారి యిల్లు

సుజాత ఒంటరిగా కూర్చుని చదువు కుంటూ వుంటుంది. సీమంతం వస్తాడు.

సీమంతం:- అమ్మాయి! పరమేశ్వరశాస్త్రి గారున్నారా?

సుజాత :- లేరండీ దేవాలయానికి వెళ్లారు.

సీమంత:- (కూర్చుని) ఏం చదువుతున్నారు?

సుజాత:- పుస్తకం.!

సీమంత:-నేను అడిగింది ఏ క్లాసు అని!

సుజాత:- స్కూలు ఫైనల్.

సీమంత:- శాస్త్రిగారు పూర్వాచార పరాయణులు. నీకు త్వరలోనే పెళ్ళి చేస్తారు.

సుజాత:- (అర్థంగాక) నాపెళ్ళి సంగతి మీకెందుకు?

సీమంత:- అదేమిటి? నేను అవివాహితుడను నువ్వు ఒప్పుకుంటే మీ నాన్నగారిని అడుగుతాను.

సుజాత :- ఏమడుగుతారు?

సీమంత:- నిన్ను నాకిచ్చి పెళ్ళిచేయమని!

సుజాత:- (చివాలున లేచి) సీమంతంగారు! పరాయి ఆడపిల్లతో మర్యాదగా మాట్లాడటం నేర్చుకోండి!

సీమంత:- ఎబ్బే! నేనేమన్నానని - అంతకోపం! వస్తాను. (లేచి వెళ్ళిపోతాడు)

19. (a) Running train Flash back ends sujatha sitting at the window.

She is destrubed by the son - calling

'అమ్మా'Boy gets up from sleep

Boy! అమ్మా! మంచినీళ్ళు!

సుజాత:- అదుగో Station వస్తోంది సోడా తాగుదువుగాని!

20) కేశవమూర్తి యిల్లు

a) కేశవమూర్తి పుస్తకాలు వెతుకుతూ ఉంటాడు. పనిమనిషి వస్తుంది.

కేశవమూర్తి:- యిక్కడ పెట్టిన పుస్తకం ఏది?

పని:-అన్నీ గలీజుగా పడిఉంటే నేనే సర్దానండి.

కేశవ: మంచి పని చేశావు! (He again reaches for the book)

పని:-(takes it as a compliment)

స్నానానికి నీళ్లు తోడనా?

కేశవ:- కాసేపువుండి!

పని:- వేడి నీళ్ళు పెట్టానండి. కాసేపువుంటే సల్లారిపోతై!

కేశవ:- ఫరవాలేదు! చన్నీళ్ళే పోసుకుంటాను.

పని:- అమ్మో! అమ్మగారికి తెలిస్తే - నన్ను తిడతారు. నేను ఒప్పుకోను. మీరు వేడినీల్లు పోసుకోవలసిందే.

కేశవ:- సరే - తోడు! (She goes away trimphantly)

a) కేశవమూర్తి in the bathroom

As he enters now bathroom

OB voice of పనిమనిషి.

"అదుగోనండీ - సబ్బు ఆ పక్కన పెట్టాను!

"ఒళ్ళు తుడుచుకునే తుండు- ఆపైన తగిలించా!"

"నీళ్లుపోసుకునే చెంబు - కాగులోనే ఏశానండీ!"

కేశవమూర్తి:- (తనలో) కొంపతీసి లోపలకొచ్చి వీపు తోముతానంటుందేమో!(lock the door)

b) కేశవమూర్తి స్నానం చేసి వచ్చేసరికి బల్లమీద భోజనం వడ్డించింది.

కేశవ:- (Surprised) అప్పుడే వడ్డించావా? నేను ఆలస్యంగా భోంచేస్తాను.

పని:- నేను తొందరగా యింటికి పోవాలండీ!

యింటికెల్లి అన్నం వుడకేసుకోవాలండీ. వంట ఆలస్యమైతే నా మొగుడు ఒట్టి రెటమతం సచ్చినోడు! పైనబడి కొడతాడండీ!

కేశవ:- ఊ! సరే (He sits at the table to eat)

c)పనిమనిషి నిలబడి - చూస్తుంటుంది. మూర్తి భోజనం చేస్తుంటాడు.

పని: అమ్మగోరైతే - తోటకూరలో టొమాటో పిండేవారండీ నేను నెయ్యేసి ఏయించానండి! మీకెట్టుందో!

మూర్తి (విధిలేక) బాగుంది. (eating)

పని:- అమ్మగారు- కాకరకాయ వుడకేసి కారంపెట్టి - వేయించేవారండీ!

నేను బెల్లంవేసి - పులుసు పెట్టానండి!

బెల్లం తీపికి - చేదు సచ్చి వూరుకుంటుందండి.

మూర్తి :- అవునవును (She is happy)

d) మూర్తి is sitting in his room

వంటమనిషి:- అయ్యగారికి నా వంట నచ్చినట్టులేదు.

మూర్తి:- అదేమిటి! నచ్చకపోవడమేమిటి! బాగుంది.

వంట :- నేను వెళుతున్నాను. తలుపేసుకోండి.

మూర్తి:- నువ్వు వెళ్ళు. నేను వేసుకుంటాలే!

వంట :- అమ్మో అమ్మగారు చెప్పింది. మీకు ఒట్టి మతి మరుపని! తను వచ్చేదాకా మిమ్మల్ని కనిపెట్టి వుండమని - మరీ మరీ చెప్పిపోయింది! రండి! నేను చూస్తుండగానే ఏసుకోండి తలుపు!

మూర్తి - విసుగును దాచుకుని వెళ్ళి ముందు తలుపు దగ్గరనిలబడి.

'యికవెళ్లు'అని ఆమెవెళ్ళిన తరువాత తలుపు గడియవేసుకుని వచ్చి

easy chairలో కూర్చుని relax అవుతాడు.

He becomes thoughtful

Flash back starts

21) Municipal Park (ధవళేశ్వరం)

కేశవమూర్తి - ఏదో పరధ్యానంగా ఆలోచిస్తూ పార్కులోకి వస్తాడు.

He hears a voice and looks that side

నాసరయ్య నలుగురు కుర్రవాళ్ళను చుట్టూ కూర్చోబెట్టి మధ్యలో నిలబడి మాట్లాడుతుంటాడు.

నాసర:- యిల్లు అలకగానే పండగకాదు! బ్రిటీష్ వాళ్లను వెళ్లగొట్టగానే - మనదేశం స్వర్గంగా మారిపోదు.

Dictatership of the proletariat రావాలి. అది రావాలంటే - కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రావాలి. కమ్యూనిజం ఒక్కటే మన దేశానికి మోక్షమార్గం.

(By the true కేశవమూర్తి comes near him)

కేశవమూర్తి:- (చూచి) నీ పేరు నాసరయ్య కదూ.

నాసరయ్య:- అవును.

కేశవ:- నేను గుర్తున్నానా?

నాసరయ్య:- గుర్తున్నావు. నీ పేరు కేశవమూర్తి. మా ఊరికి ఒకసారి మీ చుట్టాల పెళ్ళికి వచ్చావు.

కేశవ:- (సంతోషంగా) అవునవును. (భుజం మీద తట్టి) బాగున్నావా!

నాసరయ్య:- కమ్యూనిస్టు పార్టీలో చేరాక - బాగున్నాను.

కేశవ:- నువ్వు ఎంత వరకు చదువుకున్నావు.

నాసర:- నాలుగో క్లాసువరకు చదివి - అదృష్టవంతుణ్ణి గనుక మానేశాను.

కేశవ:- (Surprise) ఆపైన చదివితే తప్పా?

నాసర:- నీలాగే చెడిపోయేవాణ్ణి.

మీరంతా బూర్జువాలు

చదువుకున్నాం అనిమీకు పొగరు. మీరే సంఘవిద్రోహులు.

కేశవ:- నేనా?

నాసర:-నువ్వా-నీలాంటి వాళ్లందరూ పెటీ బూర్జువాలు.

యిప్పుడు మేం అంటే కమ్యూనిస్టులం కొద్ది మందేవుండవచ్చు.

కొద్ది రోజుల్లో మాబలం పెరుగుతుంది. అప్పుడు నీలాంటి వాళ్ళు నా బొమ్మ మెడలో కట్టుకుని వూరేగుతారు. జాగ్రత్త.

మేం అధికారంలోకి రాగానే మేం చేసే మొట్టమొదటి పని మీలాంటి వాళ్ళను ఉరితీయడమే!

కేశవ:- ఎందుకు?

నాస:- మీరంతా అభివృద్ధి నిరోధకులు. పెటీ బూర్జువాలంతా రియాక్షనరీలని చరిత్ర రుజువు చేసినట్టు - కారల్ మార్క్స్ ఏనాడో చెప్పాడు.

కీర్తికోసం నీబోటి మేధావులు - మాతోచేరి కొంతదూరం నడవవచ్చు.

కాని పోరాటం తీవ్రతరం కాగానే మీరు ధనవంతుల పక్కన చేరతారు.

అప్పుడు మిమ్మల్ని దొరికిన వారిని దొరికినట్టు కాల్చి వేయాలి. వేరేమార్గం లేదు. అప్పుడే డిక్టేటర్ షిప్ ఆఫ్ ది పాలిట్‌రియేట్ సాధ్యమవుతుంది.

కేశవ:- అదేమిటి నేను ఎప్పుడూ కమ్యూనిస్టుపార్టీని ఒక్కమాట కూడా అనలేదు.

నాస:-పైకి అనకపోతే ఏం? మీ మేధావులంతా కమ్యూనిస్టు వ్యతిరేకులే. మిమ్మల్ని నమ్మగూడదు.

కేశవ:- మీ పార్టీలో గూడ చదువుకున్న మేధావులున్నారుగా.

నాస:- మాకు తెలుసు. వాళ్ళని మాకుఅవసరమైనంత వరకూ ఉపయోగించుకుని ఆ తరవాత వాళ్ళని షూట్ చేస్తాం. అది మా పార్టీ పాలసీ.

కేశవ:- (భయంగా) సరే! వస్తా (లేచి వెడతాడు)

22) Street

One publisher (name శేషాద్రి) is coming from a side lane - into the main road

సీమంత:- చూస్తాడు. చప్పట్లు కొడతాడు. శేషాద్రి ఆగుతాడు.

సీమంత:- (దగ్గరకు వచ్చి) ఏం శేషాద్రీ! ఎప్పుడొచ్చావు.

శేషా:- పదిగంటల బండికి వచ్చానండి. కేశవమూర్తిగారితో మాట్లాడి వెళ్లిపోతున్నాను.

సీమంత:- అవునవును. కేశవమూర్తి గారి నవల publish చేశావు గదా ఎలావుంది?

(శరద్వాజ, రాధారమణ, రాంమోహన్ శాస్త్రి Come and join one by one)

శేషాద్రి:-Response చాలా బాగుందండి. first edition 2 వేల కాపీలు ఒక్క నెలలో అయిపోయినై!

(పురూరవ also join)

రామమోహన్‌శాస్త్రి:- కేశవమూర్తి భావాలు - యీనాటి యువకుల్ని బాగా ఆకర్షిస్తున్నయ్.

శేషాద్రి:- ఆంధ్రదేశంలో అన్నివూళ్ళలోనూ ఆయనకి అనేకమంది అభిమానులున్నారండి.

ఆయన అడ్రసు కావాలనీ ఆయనగారిని పరిచయం చేయమనీ ఎంతో మంది మా ఆఫీసుకు వుత్తరాలు వ్రాస్తున్నారు.(Reaction) Saradwaja and Radha Ramana కొందరు సన్మానాలు చేయడానికి కూడా సన్నాహాలు చేస్తున్నారు.

(గడియారం చూసుకుని)నాకు trainకు time అయింది. వస్తాను.(He goes away)

సీతారాం:- మార్క్సిజానికి - కమ్యూనిస్టులు నీచార్థం కల్పించి భ్రష్టు చేస్తున్నారని కదా మనందరి ఉద్దేశం.

రాధారమణ:- అవును. అసలు Marxists మనం!

సీతారాం:- కేశవమూర్తి కూడ అలాగే మనతో ఒకప్పుడు ఏకీభవించేవాడా?

శార:- అవును.

సీతారాం:- యిప్పుడు ప్లేటు ఫిరాయించాడు.

అతను రాసిన latest నవలలో Communistలను సమర్థించి ఆకాశానికి ఎత్తేసి పొగిడేశాడు.

రాధార:- అవును! నేనూ చదివాను ఎందుకలా రాశాడు

సీతారాం:- తన పుస్తకాలు ఎక్కువ అమ్ముడుపోవడానికి! యిప్పుడు కమ్యూనిస్టులేగా పుస్తకాలు ఎక్కువ కొని చదివేది.

రాధారమణ: ఛీ! ఛీ, కేశవమూర్తి నైతికంగా యింత పతనమవుతాడనుకోలేదు.

సీతారాం:- పతనం యిప్పుడు కాలేదు. కమ్యూనిస్టులమీద సానుభూతి అతనికి ఎప్పటినుంచో ఉంది. కాని మనముందు అనే ధైర్యం లేదు. మనతో ఏకీభవిస్తున్నట్టు నటించి తన పరువు ప్రతిష్టలు పలుకుబడి కోసం మనల్ని వాడుకున్నాడు.

శాస్త్రి:- ఎందుకయ్యా అతన్ని అట్లా ఆడిపోసుకుంటావు. ఆయన స్నేహితులమని చెప్పుకోవడం వల్లే మీకు నలుగుర్లో ఈ మాత్రం పరపతి కలిగింది.

సీతారాం:-(కోపంగా)అతని వల్లమాకు పరపతా? అతనికోసం మేము ఎంత కృషి చేశాం? అతనికి యీనాడు సాహితీ రంగంలో రచయితగా యింతపేరు వచ్చిందంటే అది మా వల్ల. అతనికి విశ్వాసం లేదు.

శాస్త్రి:- మీకు ఏ హాని చేశాడు.

శారద్వా:- అసలు అతని సంగతి నీకేం తెలుసునయ్యా. నువ్వు నిన్నగాకమొన్న అతనితో స్నేహం చేశావు. మేము అతన్ని పదేళ్ళనుంచి ఎరుగుదుం.

సీతారాం:-పేకాటలో అతను పట్లు పెడతాడు ఆసంగతి నీకు తెలుసా?

రాధారమణ:- తను మహామేధావిలాగ - పెద్దపోజు పెడతాడు.

సీతారాం: మా దగ్గరా అతని పోజులు. అతని బండారం అంతా మాకు తెలుసు.

రామమోహనశాస్త్రి:- అతనికి పేరొస్తుందని మీకు అసూయ.

రాధా:- అసలు మేమంతా గొప్పవాడు అంటేనే అతను గొప్పవాడయ్యాడు.

లేకపోతే ఏమిటి అతని గొప్పదనం శరద్వాజ - అతను పండితుడా? కాదా? అతనికి వ్యాకరణం వచ్చా? ఛందస్సు వచ్చా! ఒక పద్యం రాయగలడా?

శాస్త్రి:- ఛీ మీబోటి నికృష్టులతో మాట్లాడడం నాదే తప్పు!(పోబోతే)

సీతారాం :(ఆపి) ఏమిటి అతన్ని అంత వెనకేసుకు వస్తున్నారు? డబ్బు ఎంత యిచ్చాడు?!

శాస్త్రి:- ఛీ(వినిపించుకొని వెళ్లిపోయాడు)

(సీతారాం శరద్వాజ గంభీరంగా పకపక నవ్వుతారు)

23) రామమోహనశాస్త్రి యిల్లు

రామమోహనశాస్త్రి - కేశవమూర్తి కూర్చుని ఉంటారు. Open half way on కేశవమూర్తి Who is very much apituted.

కేశవ:- వాళ్లందరూ ఎందుకు నన్నిలా ద్వేషిస్తున్నారు. నాకు అర్థం కావడం లేదు. నేను వాళ్లకేం అపకారం చేశాను?

శాస్త్రి :- నువ్వు చేసిన అపకారం ఒక్కటే. వాళ్లకంటె తెలివిగల వాడిని కావడం రచయితగా దేశంలో యింత పేరు తెచ్చుకోవడం.

వాళ్ళు ఒట్టి నీచులు

ఓర్వలేక ఏవేవో వాగుతారు. అవన్నీ పట్టించుకోకు.

(సుజాత - 'లక్ష్మీ' అని పిలుస్తూ లోపలికి పరుగెత్తుకొస్తుంది. వాళ్ళని చూచి ఆగిపోతుంది.)

శాస్త్రి :- లక్ష్మి ఇంట్లో లేదమ్మా. పక్కింటి కెళ్లిందేమో.

(to Murthy) పండిత పరమేశ్వరశాస్త్రి గారి కూతురు. సుజాత . మా అమ్మాయి class mate(to see Sujatha) సుజాతా! ఈయనెవరో తెలుసా?-

కేశవమూర్తి గారని - మంచి రచయిత

సుజాత (pleasently serprised) ఓ! నమస్కారమండీ. నేను వారి కథలు నవలలు చాలా చదివాను(తలవంచుకొని) చాలా బాగుంటాయ్! (ఓరగా అతనివంక చూస్తుంది) (నేను వచ్చి వెళ్లానని లక్ష్మితో చెప్పండి)

శాస్త్రి :- లక్ష్మితో ఏమైనా పనా?

సుజా:- ఏంలేదు! నా notesఇచ్చాను రేపు స్కూలుకి వచ్చేటప్పుడు పట్టుకు రమ్మని చెప్పండి. అంతే (She for away)

మూర్తి:- పరమేశ్వరశాస్త్రి గారి అమ్మాయి అంటే ఆయన బ్రహ్మచారి

గదూ!

శాస్త్రి :- అవును. ఎవరో అనాధ బాలికని పెంచుకున్నాడు.

(thinking alone) పరమేశ్వరశాస్త్రి గారిదో చాదస్తం మొండి తనంతో పాటు మంచితనం మానవత్వం కూడా ఉన్నాయి సుమా!

లేకపోతే కులం గోత్రం తెలియని ఒక అనాధ బాలికని దగ్గరకి తీసి తన సొంత కూమార్తెగా పెంచుకుంటాడా?

(మూర్తి అవునన్నట్టు తలవూపుతాడు)

24) Radharaman's factory

రాధారమణ -factory officeలో కూర్చుని వుంటారు . ఎదురుగా -కేశవమూర్తి కూర్చుని వుంటాడు. యిద్దరూ coffee తాగుతుంటారు.

కేశవ:- అదిసరే! యిదివరకు దంపుడు బియ్యం ప్రజల ఆరోగ్యానికి మంచిదని చెబుతుండేవాడివి. యిప్పుడు ఏమిటి ఈ rice mill పెట్టావు!

రాధ:- కాలం మారుతోంది మూర్తి. కాలంతోపాటు మనమూ మారాలి. అయినా మనం అనుకుంటాంగాని ఈ రోజుల్లో తవుడుతో వున్న బియ్యం తిని హరించుకునేదెవడు?

పూర్వం తిని హరించుకునే వాళ్ళుంటే అరోజులు వేరు. ఆ మనుషులు వేరు.

ఈనాటిమనుషులకి - మరబియ్యమే మేలు.

అంతగా 'బి' విటమిన్ తగ్గితే బజార్లో కావలసినన్ని Tabletsఉన్నాయ్. కొని వేసుకుంటే సరిపోయే'

Inside one Clerk to another Clerk

one Clerk: చూశావా - ఎంత నమ్మేటట్లు చెబుతున్నాడో.

చేసేదేమో లాభాలకోసం! పైకి చెప్పేదేమో ప్రజాసేవ ప్రజాక్షేమం.

25) ఊరిబయట చెరువుగట్టుమీద or some location

కేశవమూర్తి కూర్చుని చదువుకుంటుంటారు.

సుజాత comes with a book in hand

సుజాత : యిదుగోనండీ (gives the book)

కేశవ: చదివారా?

సుజాత : చాలాబాగుంది. అయినా మీరు వ్రాసిన పుస్తకం మీద అభిప్రాయం చెప్పగలదాన్నా నేను?

కేశవ: అదేమిటి? పుస్తకం చదివిన ప్రతివాళ్లకీ అభిప్రాయం చెప్పే అర్హత హక్కు వాళ్ళకుంటాయి.

మీ నాన్నగారికి యిటువంటి పుస్తకాలు నచ్చవు.

సుజాత: అవును. ఆయన గ్రాంధికవాది.

కేశవ: ఆయన వ్రాసిన పుస్తకాలు చదివాను. అనేక విషయాలలో ఆయనతో మనం ఏకీభవించకపోవచ్చు. - గట్టి నమ్మకాలు కలిగిన వారు.

అటువంటి మనుషుల్ని- మనుషులుగా మనం గౌరవించాలి.

సుజాత : మీ భావాలు చాలా ఉదారమైనవి.

(లేస్తూ) చీకటిపడుతోంది. వస్తాను. మూర్తి కూడా లేచి "మళ్ళీ ఎప్పుడు కనిపిస్తారు?

సుజాత: ఎప్పుడు కనిపించమంటారు?(యిద్దరూ నవ్వుకుంటారు)

Cut to

25) (a) Montage (Back ground Music)

సుజాత **&**మూర్తి పొలాల గట్లమీద ఏవేవో కబుర్లు చెప్పుకుంటా నడుస్తుంటారు.

యిద్దరూ కూర్చొని ఏవేవోచెప్పుకొని నవ్వుకుంటుంటారు.

25 (b)మూర్తి: మరి ఏమిటి నేను చెప్పిన సంగతి ఏంజేశావ్?

సుజాత : ఏమిటి?

మూర్తి : అదే మన పెళ్లి సంగతి

సుజాత :(Becomes serious) నేను కులం గోత్రం లేనిదాన్ని.

మూర్తి : ఆమాటే అనవద్దని చెప్పానా?

నాకు వాటిల్లో నమ్మకం లేదని ఎన్నిసార్లు చెప్పినా మళ్ళీ అదేమాట అంటావేమిటి?-

సుజాత: మా నాన్నగారితో మీరొకసారి - కలిసి మాట్లాడితే మంచిదనుకుంచాను.

మూర్తి: తప్పకుండా.

26) పరమేశ్వరశాస్త్రి గారి యిల్లు

శాస్త్రి & మూర్తి are sitting seriously

సుజాత చాటున ఉండి -anxiousగా వింటున్నది.

Open halfway మూర్తి : నేను సుజాతని - మనసారా ప్రేమిస్తున్నానండీ.

శాస్త్రి: (looks daggers at him)

మూర్తి:- జంకుతూ మీరు అనుమతిస్తే

శాస్త్రి : వివాహమాడెదవు.

ఎవరి అనుమతితో ఆమెను ప్రేమించితివి? అందుకు నా అనుమతి అక్కరలేదా?

మూర్తి: క్షమించండి. మీరు అంగీకరిస్తే సుజాతను పెళ్లి చేసుకుంటాను.

శాస్త్రి: నేను అంగీకరించను.

మూర్తి: (లేచి) నేను వెళ్లి వస్తాను.

శాస్త్రి రానక్కరలేదు.

మూర్తి: మళ్లీ ఒకసారి ఆలోచించండి.

శాస్త్రి: ఆలోచించెడిదేమియులేదు. ఈ వివాహమునకు నేను సమ్మతించ!

(Murthy goes away disappointed Sujatha's reaction . She controls her emotion)

27. Sastri's house - Night

Sujatha lying on her bed lost in thoughts with fearful eyes.

కరటక శాస్త్రి Voice: అమ్మా నాన్నగారు పిలుస్తున్నారు.

Sujatha gets up wipes her tears with her & moves out

Cut to

Sastri's room

Sujatha comes stands -

Sastri: ఆ కేశవమూర్తి వచ్చినాడు. నిన్ను వివాహమాడెదనని చెప్పినాడు. నా అనుమతి కోరినాడు. నేను సమ్మతించనని

నిర్వంద్వముగా చెప్పి పంపితిని.

సుజాత :(ధైర్యం చేసి) వారు చాలా మంచి వారు నాన్నా.

sastri: (వులికి పడి) అతను అబ్రాహ్మణుడు.

సుజాత: నేను కులంగోత్రం లేని దానిని కదా!

Sastri : (ఏదో చెప్పబోయి) ఈ విషయముపై చర్చకు నేను సిద్ధముగా లేను (అని లేచి లోనికి పోబోతూ ఆమె వంక తీవ్రంగా చూచి) నీవు నన్ను ధిక్కరించి - నా మాటలు వినని యెడల - యీ యింటనుండంబనిలేదు. (He goes out in a halt controlling his emotion)

Sujatha controls her emotions - but she comes to a decision & goes in

28) రాధారమణ factory Office

శారద్వా Comes running into the office రాధారమణ సీమంతం already are there discussing something.

శారద్వా: (హడావుడిగా వచ్చి విన్నారా? విన్నారా? ఈ ఘోరవార్త విన్నారా?

సీతారాం: విన్నాం! విన్నాం!

శారద్వా: ఏం విన్నారు?

సీతారాం: నీవు విన్నదే?

రాధా: ఆ విషయమే తీవ్రంగా చర్చిస్తున్నారు.

శారద్వా: ఏ విషయం?

సీతా: ఆదేనయ్యా . కేశవమూర్తి పెళ్ళి విషయం.

శారద్వా: ఛ ఛ ఆ కులం గోత్రం లేని దాన్ని పెళ్ళి చేసుకున్నాడు.

అతను ఎంత దిగజారిపోయాడో తెలుసుకోవడానికి యింతకన్న నిదర్శనం ఏం కావాలి?

(దీనంగా) పరమేశ్వరశాస్త్రి గారి ఆస్తంతా అతనికే సంక్రమిస్తుందేమోనని భయంగా ఉంది.

సీతా: ఆస్తికోసం గాకపోతే ఆదర్శం కోసం చేసుకున్నాడా? ఒట్టి స్వార్థపరుడు.

శారద్వా: ఆస్తంతా అతనికి వస్తే ఎట్లా (ఏడుపు మొహంతో)

సీతారాం: నా కంఠంలో వూపిరి ఉండగా -

ఆ ఆస్తిలో చిల్లిగవ్వకూడా అతనికి దక్కనివ్వను. రండి. చెబుతాను.

(He gets up and goes out and followed by other two)

29) పరమేశ్వరశాస్త్రిగారి యిల్లు:

పరమేశ్వర శాస్త్రి గారు ఏవో గ్రంధాలు ముందు వేసుకుని కూర్చొని ఉంటారు.

సీతారాం శారద్వత రాధారమణ: పండిత పరమేశ్వర శాస్త్రి గారికి సాష్టాంగ నమస్కారములు (అందరూ నమస్కరిస్తూ)

పరమేశ్వర: (తీవ్రంగా వాళ్ళ వంక చూస్తాడు 'ఏమిటి విషయం' అన్నట్లు)

(వాళ్ళు ముగ్గురు ఇంకా నమస్కారం చేస్తూనే ఉంటారు)

సీతారాం: తమరు చేసిన అఖండ సారస్వత సేవకు గాను తమకు ఉడతా భక్తిగా మేము ఒక చిన్న సన్మానము చేయదలచినాము. తమరు అంగీకరించి మమ్ములను చరితార్థులను చేయ ప్రార్థన.

రాధారమణ చేతులు జారవిడిస్తే

శారద్వత - పాడుస్తాడు

రాధా వాళ్లు నమస్కరిస్తారు.

శాస్త్రి: సన్మానమునకు అభ్యంతరము లేదు.

కాని సమయము యిది కాదు.

శారద్వా: ఏవో ఉద్గంధములు - పరిశోధిస్తున్నారు?

శాస్త్రి: కాళిదాస మహాకవి - జన్మస్థానమును గురించియున్నా

కాళిదాసు ఒక్కడా ఇరువురా అను ధర్మసందేహను పరిష్కరించు నిమిత్తమున్నా

తీవ్ర పరిశోదనలు సలిపి మహా గ్రంధమును వ్రాయ సమకట్టితిని.

సీతారాం, శారద్వాత, రాధారమణ :ఓహో ఓహో అమోఘము (2) పూర్వము (3) వేడుంగడు శ్లాఘనీయము.

సీతారాం: యిట్టి మహాపురుషులకే యిట్టి ఘోర పరీక్ష?

శాస్త్రి : ఏమది?

సీతారాం :అదే మీ కుమార్తె వర్గ సంకర వివాహము.

శాస్త్రి (మొఖము అటు తిప్పి కళ్ళు మూసుకుని)

వారల ప్రసక్తి నా పర్యవేక్షణమందేకుడీ వారి పాపంబున వారు పోయెదరు. నేను వారి ముఖములు గూడ చూడజాల. నాశవంబును గూడ వారు చూడంబనిలేదు.

రాధారమణ అతని నవలలు చదివి పాపం అమ్మాయి గారు అతని వలలో పడింది.

శాస్త్రి : దానిని అనవలసిన పని ఏమున్నది? అది వొట్టియ నర్భకురాలు దాని మనంబును విషపూరితము చేసిన వానిననవలె.

ఆమె హృదయకుహరమునంజొచ్చి నా గృహంబున చిచ్చుపెట్టినాడు.

శారద్వా: అసలు వాడు మీ అమ్మాయిని చేసుకున్నది మీ ఆస్తి కోసమండి.

శాస్త్రి : అది కలలో గూడ జరుగదు. నా ఆస్తిలో వారికి ఒక చిల్లిగవ్వ గూడ ముట్టనివ్వను.

శార:(తృప్తిగా) అది! తమరు ఆమాట మీదే ఉండాలి.

రాధా: మరి తమరిసన్మానం విషయం?

సీమంతం: వారి మనసేమీ బాగలేదు. తరువాత వద్దాం సన్మానానికి సూత్ర ప్రాయంగా ఒప్పుకున్నారుగదా.

వస్తామండీ (నమస్కరించి వెళ్లిపోతారు)

30) School compound లో నరసయ్య గుడిసె వద్ద- నరసయ్య - సుజాత

నరసయ్య - ఆయన నిన్ను పెళ్ళి చేసుకుని మహా గొప్ప త్యాగం చేశాడమ్మా.

ప్రాణం పోయినా సరే - ఆయనకి నీవల్ల - ఎటువంటి లోటూ అవమానమూ రానీయకమ్మా."

సుజాత : అలాగే అయ్యా(అతని పాదాలకు నమస్కరించింది.)

నాసరయ్య:- (కన్నీళ్లతో) మాతల్లి. దేవుడు మిమ్మల్ని చల్లగా చూస్తాడులేమ్మా! (ఆమెను దగ్గరకు తీసుకుంటాడు.)

31) కేశవమూర్తి యిల్లు

కేశవమూర్తి సవతి తల్లి రంగమ్మ - వంట యింట్లోనుండి అన్నమూ కూరలు తీసుకొని

యింటి వెనక వరండాలోకి వస్తుంది. అక్కడ సుజాత విస్తరి వేసుకుని కూర్చుని ఉంటుంది. రంగమ్మ అన్నమూ, కూర వడ్డిస్తుంది.

రంగమ్మ :- (లోనికి పోయి) (సుజాతకు వినబడేట్లు)

రంగమ్మ :- కులం చెడ్డ వాళ్ళందరికీ వుడకేసి పెట్టమని నానొసట రాశాడు భగవంతుడు.

(సుజాత hears and smiles)

Cut to

a) కేశవ మూర్తి యిల్లు -పెరటి గోడ దగ్గర -

రంగమ్మ: (ప్రక్క యింటావిడతో) ఎవరికి పుట్టిందో! ఎట్లా పుట్టిందో! యీనాటికి - వచ్చి - మా నెత్తిన కూర్చుంది! ధర్మ సంతానం!!

(Reaction of సుజాత గంభీరంగా) అంట్లు తోముతూ!

b)- రంగమ్మ voice on sujatha and మూర్తి - in their room

"ఆ తల్లి ఎంత రాక్షసో! కన్న కూతుర్ని పొదలో పారేసి పోయింది."

"మూర్తి బాధపడి - సుజాత వంక చూస్తాడు)ఆమె చిరునవ్వుతో ఫరవాలేదు అన్నట్లు సైగ చేస్తుంది.

32

ఒక library లో గాని పుస్తకాల Shopలోగాని కేశవమూర్తి ఏదో పుస్తకం తీసి చూస్తుంటాడు. అక్కడకు రామ్మోహన శాస్త్రి వస్తాడు.

రామ:-(కేశవమూర్తిని చూచి) మూర్తీ నువ్విక్కడున్నావా?(goes him) మీ యింటికి వెళ్ళి వస్తున్నాను.

ఏమిటీ - యిల్లు మార్చి వేరే కాపరం పెట్టావట.

మూర్తి:- అవును శాస్త్రీ! సుజాతకి ఆ ఇల్లు నరకంగావుంది. మా పిన్ని, చెల్లెలు ఆమెని చాలా హీనంగా చూస్తున్నారు. అనరాని మాటలంటున్నారు.

నేనే భరించలేక వేరే యిల్లు అద్దెకు తీసుకున్నాను.

రామ:- మరి నీ చెల్లెలు పెళ్ళి...

మూర్తి :- ఆ ఏర్పాట్లన్నీ చేశానులే

నాపొలం నాలుగెకరాలు అమ్మి మానాన్నగారు చేసిన అప్పులన్నీ తీర్చేశాను.

మా చెల్లెలికి - సంబంధం మాట్లాడాము. మా పిన్ని తరఫు సంబంధమే యీ నెలాఖరుకు ముహూర్తాలు పెట్టించి పెళ్లిచేసి పంపించేస్తే నాబాధ్యత తీరుపోతుంది. మా పిన్ని ఉన్నన్నాళ్ళూ ఆయింట్లో వుంటుంది.

శాస్త్రి :- ఒక విధంగా మంచిపనే చేశావులే. కాని నేను వచ్చిన అసలు విషయం.

మీ మామగారికి సీమంతం & కంపెనీ రేపు సన్మానం చేస్తున్నారట.

మూర్తి :- అలాగా?

శాస్త్రి:- నీకు తెలీదా?నిన్ను పిలవలేదా?

మూర్తి:- ఉహు

శాస్త్రి:- అన్నీ కుళ్ళు బుద్ధులు. పైగా పెద్ద మేధావులమని శ్రీరంగ నీతులు చెబుతారు.

33) కేశవమూర్తి కొత్త - అద్దె యిల్లు

సుజాత - కొత్తయింట్లో సామాన్లు సర్దుకుంటుంది.

మూర్తి వస్తాడు:- సుజాతా! విన్నావా? మీ నాన్నగారికి రేపు సన్మానమట.

సుజాత :- అవును. తెలుసు.

మూర్తి :- ఎవరు చెప్పారు

సుజాత :-ఇంతకు ముందే ఆ సీమంతం వచ్చి ఆహ్వానించి పోయాడు.

(వెటకారంగా)

మూర్తి:- యింకేం . నిన్ను ఆహ్వానించారుగా వెళ్ళిరా.

సుజాత:- మీరు లేకుండా నేనెలా వెళతానండీ

మూర్తి:- నన్ను ఆహ్వానించలేదే. నేనెలా రాను?

సుజాత:- అందులోనే వుంది వాళ్ళ గడుసుతనం. మిమ్మల్ని పిలవకుండా నన్ను పిలవడంలోనే తెలుస్తోంది. వాళ్ళ దుర్బుద్ధి.

మనిద్దరిమధ్యా మనస్పర్ధలు కలిగించాలనేగా.

- యిద్దరమూ వెళ్ళనక్కరలేదు. వూరుకోండి

34) Town Hallలో సన్మానసభ

వేదికమీద పరమేశ్వర శాస్త్రి గారు కూర్చుని ఉంటారు. ఆయన మెడనిండా పూలమాలలు కాశ్మీరు శాలువా

ముందు వరుసలో శరద్వాత , రాధారమణ , పురోహితుడు కూర్చుని ఉంటారు.

హాలులో ఎక్కువ జనం వుండరు. సగానికి పైగా కుర్చీలు ఖాళీగా వుంటాయి.

(Open on సీమంతం - speaking at the mike)

సీమంతం:- పండిత పరమేశ్వర శాస్త్రి గారంటే మహా పండితులు. వేదాలు ఉపనిషత్తులు పురాణాలు, ప్రాచీన కావ్యాలు, కాచి వడపోసి ఔపోసన పట్టిన మహనుభావుడాయన.

వారు- మన వూరు వారు కావడం - మనందరికి గర్వకారణం! మన పూర్వజన్మసుకృతం. అటువంటిఉద్దండ పండితుణ్ణి పురజనుల తరపున యింత బ్రహ్మాండంగా సన్మానిస్తుంటే

ఆయనకు అత్యంత ఆప్తులూ - బంధువులు అయిన వారే అసూయాగ్రస్తులై కనీసం మీటింగుకు కూడా రాకుండా యింట్లో తలుపులు బిగించుకుని కుర్చున్నారంటే

నేనెవరిని గురించి చెబుతున్నానో మీ అందరికీ తెలుసు

శారద్వా & రాధారమణ :- తెలుసు, తెలుసు, వారి కుమార్తె, అల్లుడు.

(శాస్త్రి తీవ్ర దృక్కులతో తల పంకిస్తాడు)

35) కేశవమూర్తి యింట్లో

కేశవమూర్తి, సుజాత

Open half wayలో కేశవమూర్తి:-(బాధతో) నేనేం చేశానని. వాళ్లకి నామీద యింత పగ!

సుజాత:- మీరంటే వాళ్లకి అసూయండి. ఆ అసూయ ఈ విధంగా వెళ్ళగక్కుతున్నారు. పోనివ్వండి. వాళ్ల పాపాన వాళ్ళే పోతారు.

మూర్తి:- దేనికి నన్ను చూచి అసూయ

సుజాత:- దేనికండి మీరింత బాధ పడతారు?

మూర్తి:- ఎరిగిన వాళ్ళతో ఒక మంచి మాట అనిపించు కోవాలని ఉంటుంది సుజాతా

సుజాత:- (అతనివంక చూచి - సానుభూతితో నిట్టూర్చి) మనమీవూళ్ళో వున్నన్నాళ్లూ వాళ్ళు లోలోన - బాధతో - కుంగిపోకమానరు.

నా మాటవిని - ఆ ప్రొడ్యూసరు ఎవరో మిమ్మల్ని సినిమాకథ రాయడానికి మదరాసు రమ్మని రాశాడుగా.

మా చెల్లెలు పెళ్ళి అయిపోగానే మదరాసుకు మకాంమార్చేద్దాం.

మూర్తి:- అలాగే సుజాత. నేను అదే అనుకున్నాను.

36

పార్కులో - యిదివరకు లాగే నలుగుర్ని కూచోబెట్టుకుని

నాసరయ్య:- కమ్యూనిస్టులు దొంగలు. వాళ్ళు చెప్పేదంతా అబద్ధం. చేసేదంతా మోసం. కాస్తో కూస్తో ఆస్తి పాస్తులున్న నాలాంటివాళ్లని దగ్గరకి తీస్తారు. మాయమాటలు చెప్పి ఆస్తి అమ్మిస్తారు. పార్టీకి విరాళంగా తీసుకుంటారు. ఆ తరువాత మిమ్మల్ని పార్టీనుంచి బహిష్కరిస్తారు. కమ్యూనిస్టులు డౌను, డౌను.(మూర్తి విని ఆశ్చర్యంతో దగ్గరకు వస్తాడు)

మూర్తి:- నాసరయ్యా ఏమిటిది?

నార:- నన్ను పార్టీనుంచి బహిష్కరించారు. నువ్వు చెప్పిందే నిజం.

నేనూ నీ దోవకే వచ్చాను,

మూర్తి:- నాకు మటుకు నీ పూర్వ స్థితే బాగుంది నాసరయ్య.

నార:- (కోపంగా) నువ్వెప్పుడూ అభివృద్ధినిరోధకుడివే! (అని వెళ్ళి పోతాడు)

మూర్తి:- (అతని వంక సానుభూతితో చూస్తాడు)

37. శారద్వతుని ఇల్లు:-

శారద్వతుడు అంగవస్త్రం కట్టుకుని పుస్తకాలు ముందు వేసుకుని కూర్చున్నాడు.

గదినిండా పుస్తకాలే

ఏదో పెద్ద గ్రంధం - పేజీలు తిప్పి - తిప్పి చూస్తున్నాడు.

కేశవమూర్తి లోపలికి వచ్చాడు.

శారద్వతుడు - చూచి- చూడనట్టు - తలవంచుకుని - పుస్తకంలోకి చూస్తుంటాడు.

కేశవమూర్తి:- నేను మదరాసు వెళుతున్నాను శారద్వాజ

శార:- (తలవంచుకునే) విన్నాను.

కేశ:- చెప్పి పోదామని వచ్చాను.

శార:- (మాట్లాడడు. పుస్తకంలోకే చూస్తుంటాడు)

కేశ:- ఏమిటా పుస్తకం?

శ ర;- బ్రౌణ్య నిఘంటువు (తలవంచుకునే)

మూర్తి:- 'బ్రౌణ్య' ఎందుకు? 'Brownనిఘంటువు' అనగూడదూ?

శార:- అనగూడదు. 'Brown నామవాచకం. 'బ్రౌణ్య' విశేషణం (తలవంచుకునే) కర్మధారయ సమాసం.

మూర్తి:- నిన్నొక విషయం అడిగి తెలుసుకుందామని వచ్చాను.

శార:- (తలవంచుకునే) అడుగు. నాకు తెలిసినంతవరకు చెప్పడానికి - నేను సర్వధా' సిద్ధమే

మూర్తి:- మీరందరూ నాతో యిదివరకుంటున్నట్టు స్నేహంగా వుండడంలేదు. కారణం?

శార:- (తీవ్రంగా కళ్ళజోడులోంచి చూస్తూ) యిన్నాళ్ళు నీ పలుకుబడి కోసం - నీ పేరు ప్రతిష్టలకోసం మమ్మల్ని వాడుకున్నావు.

యిక నీ స్వార్థానికి మేము బలికాదలుచుకోలేదు.

మూర్తి:- నా స్వార్థానికా? అంటే?

శార:- (విసుగ్గా) నాతో మాట్లాడకు (పో అన్నట్టు చెయ్యి వూపుతాడు.)

మూర్తి:- కాస్త వివరంగా చెప్పు! తెలుసుకుంటాను.

శార:- (అతని వంక తీవ్రంగా చూచి) నువ్వు ఒక కథ రాశావు. దాని వుద్దేశం ఏమిటి?

మూర్తి:- ఏకథ?

శార:- 'పిత్రార్జితం'

మూర్తి:- అవును వ్రాశాను.

శార:- అందులో నువ్వు కమ్యూనిస్టుల్ని సమర్థించావు.

మూర్తి:- కమ్యూనిస్టుల్ని సమర్థించలేదు. వాళ్ళ త్యాగాల్ని మెచ్చుకున్నాను. వాళ్ళు చెప్పే మాటలతో - చేసే పనులతో మనం ఏకీభవించకపోవచ్చు. అంత మాత్రాన వాళ్ళలో గొప్ప గుణాలను ప్రశంసించ గూడదా?

రామాయణంలో శ్రీరామచంద్రుడు ఒక చోట -రావణాసురుడి

గొప్పదనాన్ని కీర్తించాడు. రామాయణం వ్రాసిన వాల్మీకి మహర్షికి ఏంలోటు వచ్చింది?

శార:- అంటే నువ్వు వాల్మీకి అంతటివాడి వన్నమాట

మూర్తి:- (కోపం దిగమింగుకుంటూ)నువ్వేమైనా అనుకో . మనకంటే కమ్యూనిస్టులు చాలా మెరుగు.

శార:(Shocked) అంత దిగజారి పోయావన్నమాట (విసుగ్గా) యిక నాతో మాట్లాడకు (looks into the book)

మూర్తి:- మనిషి అభివృద్ధికి - ఆత్మవిమర్శ ముఖ్యం- శారద్వాత

శార:- ఆ సంగతి నాకు తెలుసు (పుస్తకంలోకి చూస్తూనే)

మూర్తి:- మనిషి అనేవాడు నిత్యం మారుతూ ఉంటాడు.

శార:- ఆ సంగతి నాకు తెలుసు (తలవంచుకునే)

మూర్తి:- కమ్యూనిస్టులు మనకంటే మెరుగంటే - నీ కెందుకంత కోపం?

శార:- ఎలా మెరుగు?

మూర్తి:- వాళ్ళు నమ్మిన సిద్ధాంతాల కోసం ఆస్తులూ , ప్రాణాలూ త్యాగం చేశారు.

శార:- ఏమిటి త్యాగం? ఏదో ఒక దాన్ని పట్టుకుని ఇల్లూ ,వళ్ళూ గుల్ల చేసుకోవడం. మోటు మనుషులు చేసే పని.

మూర్తి:- మరి మనం చేసే పనేమిటి?

శార:- భావాలను వెదజల్లడం

మూర్తి: వాటి ఆచరణ?

శార: దానివాళ్లు దానికుంటారు.

మూర్తి:- మన బాధ్యత ఎంత వరకు?

శార:- భావాలను వెదజల్లడం వరకే

మూర్తి:- అంతేగాని - వాటి ఆచరణ వల్ల వచ్చే కష్ట నష్టాలు మనల్ని అంటగూడదు?

శార:- యిదుగో చూడు! మేం మేధావులం.

మేధావులు - తమ ఆర్థిక పరిస్థితికి ఒడుదుడుకురాకుండా చూచుకోవాలి.

ఏ ఆవేశానికోలొంగిపోయి మేధావులు తమ ప్రాణాలకి ముప్పు తెచ్చుకుంటే నష్టపడేది ఎవరు? సంఘం.

మామూలు మనుషులు పుడుతుంటారు. గిడుతుంటారు. కాని మేధావులు అన్నప్పుడల్లా పుట్టరు.

చాలా అరుదుగా పుడుతుంటారు.

అందువల్ల మేధావులు ఎంత ఆలస్యంగా మరణిస్తే - సంఘానికి అంత మంచిది.

యిక పార్టీలకి వ్యక్తులకు ఆర్థిక సహాయం అంటావ్.

"మేధావులు బీదలకు ఆర్థికంగా సహాయం చేయడం మొదలెడితే వీళ్ళు బీదవాళ్ళవుతారు" అని జార్జి బెర్నార్డు షా ఎప్పుడో చెప్పారు.

మేధావులు ఆర్థికంగా పుష్టిగా వుంటేనే మేలురకం భావబీజాలు వెదజల్లగలరు.

అందువల్ల మేధావులకు భోగభాగ్యాలు అందుబాటులో ఉండటం ప్రజల బాధ్యత. సామాన్య ప్రజల బాధ్యత. సామాన్య ప్రజలు పార్టీలకు విరాళాలిచ్చి ఆస్తిపాస్తుల్ని సంఘసేవకి ఖర్చు పెట్టి సర్వనాశనం అయినా ఫరవాలేదు.

వాళ్ల కాయకష్టం చేసుకోగలరుగనక ఫరవాలేదు.

కాని మేధావులు అలాకాదే. మేము కాయకష్టం చేయలేమే

మూర్తి:- ఇంతకీ సాంఘిక వ్యవస్థమీద మన అభిప్రాయం ఏమిటి?

శార:- సంఘం మారాలనే

మూర్తి:- ఎలా మారాలి కమ్యూనిస్టులు చెప్పేది ....

శార:- యిదుగో కమ్యూనిస్టులకు మాకు పొత్తు కుదరదు.

మూర్తి :- ఏం?

శార:- వాళ్ళు హింసావాదులు.

మూర్తి:- మనం అహింసావాదులమా? పోనీ కమ్యూనిస్టుల్ని వదిలెయ్ సాముదాయక వ్యవసాయం గురించి మన అభిప్రాయం ఏమిటి?

సార:- సాముదాయక వ్యవసాయం వ్యక్తి స్వాతంత్ర్యాన్ని హరిస్తుంది. మనిషికి వ్యక్తి స్వాతంత్ర్యం ముఖ్యం.

మూర్తి:- పేదవాడికి వ్యక్తి స్వాతంత్ర్యం కంటే తిండే ప్రధానమని నానమ్మకం.

శార:- స్వాతంత్ర్యమేగాదు. సాముదాయక వ్యవసాయం వల్ల రైతుకి భూమి మీద హక్కు పోతుంది. ప్రభుత్వోద్యోగులు, పెత్తందార్లవుతారు. వాళ్ళ వల్ల మనభార్యల శీలానికి ప్రమాదం వస్తుంది.

మూర్తి:- (కోపంగా)మన భార్యల శీలానికి ముప్పు వస్తుందని మనం బాధపడుతున్నాముగాని.

యితరుల భార్యల శీలాన్ని హరించే మూర్ఖులు , వస్తాదులు యిప్పటికే సంఘంలో ఎందరో వున్నారు?

శార:- ఏమిటి? (అర్థంగాక)

మూర్తి:- (విసుగ్గా) సజ్జలు.

శార:- ఏమిటి నువ్వన్నది.

మూర్తి:- ఏంలేదు. సజ్జలు (అని కోపంగా లేచి వెళ్ళిపోతాడు)

శార: సజ్జలా? సజ్జలంటే? సజ్జలకు నానార్థాలున్నాయనా (నిఘంటువు చూస్తాడు)

37 a.School Compoundలో నరసయ్య గుడిసెలో

నరసయ్య - సుజాత

సుజాత:- అమ్మగూడ పోయే నువ్వు ఒక్కడివి యిక్కడ ఏ తంటాలు పడతావయ్యా.

మాతో మదరాసు వచ్చెయ్.

నరసయ్య:- నేనెందుకమ్మా మీకు తగలాటం మీరు సుకంగా వుంటె నాకంతే చాలు.

గాలి మళ్ళినప్పుడు వచ్చి చూచి వస్తుంటాను లేమ్మా.

38) పరమేశ్వర శాస్త్రి యిల్లు

శాస్త్రిగారు కూర్చొని ఏదో గ్రంథం చదువుతుంటారు.

సీమంతం :-(వస్తూ)నమస్కారం పండిత పరమేశ్వర శాస్త్రిగారూ.

మీ అల్లుడు కేశవమూర్తికి సినిమాల్లో Chance వచ్చింది. భార్య సమేతంగా మదరాసుకు మకాం మార్చేశాడు.

శాస్త్రి :- ఆ ఛండాలుని నామము నాచెంత స్మరింపకుడు.

(కరటక శాస్త్రి సీమంతం వైపు చుర చుర చూస్తాడు)

39) A shot to Madras Central Station

Cut to

కేశవమూర్తి యిల్లు

Car comes stops in front of the house .

Driver దిగివాకిట్లోకి వెళ్ళి

కవిగారూ!

మూర్తి:-(లోపలనుంచి వస్తాడు)

Dr:- సార్ . డైరెక్టర్ గారు మిమ్మల్ని తీసుకురమ్మన్నారు. కారు పంపారు.

మూర్తి:- వస్తున్నా (లోనికి పోయి) సుజాతా. నేవెళుతున్నాను తలుపు వేసుకో.

(He goes sits with the car)

40) పరమేశ్వర శాస్త్రి యిల్లు

పరమేశ్వర శాస్త్రి కళ్ళు మూసుకుని -ధ్యానంలో వుంటాడు.

(సీమంతం ఎదట నిలబడి చెబుతుంటాడు. ప్రక్కన శారద్వాతుడు నిలబడి వుంటాడు.)

Open on సీమంతం: తిమ్మిని బమ్మిని చేసి-

బమ్మిని తిమ్మిని చేసి-

కేశవమూర్తి - సినిమాల్లో బాగా సంపాయించాడట!

(కరటక శాస్త్ర పక్క గదిలో ఉండి వింటుంటాడు.)

శారద్వాతుడు: ఒక యిల్లు - పెద్ద కారుకూడా కొన్నాడట!

సీమంతం: అయితే మటుకు- ఏం ప్రయోజనం?- సినిమా ప్రపంచం దురవాట్లకు ఆలవాలం!

కరటక శాస్త్రి : వారు ధ్యానంలో వున్నారు! కళ్ళు కనబడ్డంలా?

ఏమిటి మీ జంట కవిత్వం?
పదండి అవతలకి!

సీమంతం: వారి కుమార్తె కాపరం గురించి--

కరటక శాస్త్రి:- (Pushing them out) ముందు అవతలకి పదండి.

Verandah

- కరటక శాస్త్రి Pushes them out-

సీమంతం: వీడొకడు! పండ్ల చెట్టు చుట్టూ ముళ్ళకంచెలాగ!

(Both go out)

41) Different location in the town

సీమంతం:- (To a passesly in the street) యిదుగో విన్నావా? కేశవమూర్తి మదరాసులో తెగ సంపాయిస్తున్నాడు.

a. శారద్వత: (To another man)తప్పతాగి రోడ్డు మీద పడి దొర్లుతుంటే పాపం ఆ మహా యిల్లాలు వెతికి పట్టుకుని యింటికి తీసుకు పోతుందట. (Reaction of the man)

b. రాధారమణ:- (to a group of persons)తాగి ఆరోగ్యం పూర్తిగా చెడగొట్టుకున్నాట్ట. అంతేగాదు వ్యభిచారం కూడ.(Reaction of the group)

శార:- (to another group) ఎవతో ఒకస్టార్‌ను అంటిపెట్టుకున్నాడట.

సీమంతం:- (to some ladies) సిగ్గు విడిచేశాడు. రోజుకొక సినిమా

Extraని యింటికే తీసుకొస్తాడట.

శార:- ఇదిమీకు ధర్మమేనా?" అని పెళ్ళాం అడిగితే పైనబడి చచ్చేట్లు కొడతాడట.

Cut to

42. కేశవమూర్తి యిల్లు - Madras

కేశవమూర్తి & రామమోహనశాస్త్రి

Open half way

కేశవమూర్తి: - (బాధతో) ఎందుకు నామీద వీళ్ళింత దుష్ప్రచారం చేస్తున్నారు. ఎందుకింత పగ నామీద?

శాస్త్రి :- నేనూ- మొదట్లో - నీ మీద అసూయ ఈర్ష్య అనుకున్నాను మూర్తి. కాని మరో బలవత్తరమైన కారణం గూడ వుండి వుండాలనిపిస్తోంది.

డార్విన్ చెప్పిన మాటలు నీకు గుర్తుండే ఉంటాయి.

మొక్కలలో గూడ తమకంటే అధికంగా ఉన్న ఒక మొక్కని మిగతా మొక్కలన్నీ కలసి చంపెయ్యడానికి ప్రబల ప్రయత్నం చేస్తాయట.

జంతువులలోనూ అంతే. తమ జాతిలో విశిష్టంగా ఉన్న జంతువులను మిగతా జంతువులు బ్రతకనివ్వవు. (నవ్వుతూ) యిప్పుడు మన మిత్రులను చూస్తుంటే ప్రధమ దశలో వున్నమనుషుల్లా కనిపిస్తున్నారు.

కొంచెం కొంచెం నరుకుతూ కారుతున్న రక్తాన్ని రుచి చూస్తూ హత్యలు జరిపితే గాని వాళ్ళ రాక్షసప్రవృత్తికి తనివితీరదు.

నువ్వు మాత్రం మదరాసువచ్చినప్పుడు ఎలా వున్నావో యిప్పుడూ అలాగే వున్నావు. ఇసుమంత కూడా మారలేదు. నాకు చాలసంతోషంగా వుంది. (press his hand)

మూర్తి:-Thanks

శాస్త్రి :- అన్నట్టు సుజాత ఎలావుంది.

మూర్తి:- బాగానే ఉంది. Nursinghome లో ఉంది. రెండు మూడు రోజుల్లో delivery కావచ్చు.

శాస్త్రి: (పుస్తకాలు చూచి) ఏమిటి - అరవిందో పుస్తకాలు - చాలా వున్నాయి!

మూర్తి: అవును! ఈ మధ్య అరవింద్ Philosophy నన్ను బాగా ఆకర్షిస్తోంది! యితరంగా నాకు దొరకని సమాధానాలు - ఆయన లో దొరుకుతున్నాయి!

43) పరమేశ్వర శాస్త్రి యిల్లు

కరటక శాస్త్రి పోస్టువాడి దగ్గర వుత్తరం తీసుకుని హడావుడిగా లోనికి వచ్చి పరమేశ్వర శాస్త్రికి యిస్తూ.

కరటక:- అమ్మాయి దస్తూరిలాగుంది.

పరమేశ్వ:- (చించి చదువుతాడు ఆయన మొఖం కోపంతో ఎర్ర బడుతుంది.)

కరటక:- (Anxiousగా) ఏం వ్రాశారు బాబూ.

పరమేశ్వ:- ఆమె మగబిడ్డను ప్రసవించినదట.

(మురిసిపోతూ) ఆపుట్టిన వానికి నాపేరే పెట్టుకున్నారట.

(వుత్తరం విసిరి కొడతాడు)

నాపేరు పెట్టుకొనినంత మాత్రమున నా ఆస్తి అంతయు వారికి ధారపోయుదునని గాబోలు - వారి పేరాశ? అది అసంభవము. ఒక్కచిల్లిగవ్వగూడ వారికి దక్కనివ్వను. వాళ్ళను ఈ గడప తొక్కనివ్వను.

44) కేశవమూర్తి యిల్లు - మదరాసు

కేశవమూర్తి కూర్చుని ఏదో చదువుకుంటూ ఉంటాడు. సుజాత బిడ్డకు పాలు పడుతూ ఉంటుంది.

A Widow comes

widow:- అయ్యా . కేశవమూర్తి గారుండే యిల్లు యిదేనా?

కేశ:- అవును. నేనే కేశవమూర్తిని.

ఏంకావాలి.

Widow:- ఏం లేదు నేను మైలాపూర్‌లో ఒకరి యింట్లో పనిమనిషిని తెలుగువాళ్ళంటే చూచి పోదామని వచ్చాను. ఈమె...

కేశ:- ఈమెనా భార్య.

Widow:- మీరేమీ అనుకోవద్దు. నాకెవరో చెప్పారు. మీరు పండిత పరమేశ్వర శాస్త్రిగారి అల్లుడని.

కేశ:- అవును.

widow:- అంటే (looks at సుజాత)

సుజాత :- పరమేశ్వర శాస్త్రిగారు మా నాన్నగారే

Widow:- (సంతోషంగా) అలాగా...

సుజాత:- పరమేశ్వర శాస్త్రి గారు మీకు తెలుసా?

widow:- తెలియడమేమిటి? నేను వారింట్లో అయిదు సంవత్సరాలు వంట చేసిపెట్టాను.

సుజాత:- (curious) మీ పేరు

Widow:- సుందరమ్మ.

సుజాత:-(reacting) ఆ అవునవును.

కరటక శాస్త్రి గారు మిమ్మల్ని గురించి చెబుతుండేవారు.

సుందరమ్మ :- ఆయనెవరు?

సుజాత:- మీ తరువాత మానాన్న గారికి వంటచేసి పెట్టేది ఆయనే.

సుందర:- నాన్నగారు బాగున్నారామ్మా.

సుజాత:- బాగానే వున్నారు.

(సుజాత & మూర్తి look at each other)

(యింతలో పిల్లవాడు ఏడుస్తాడు)

సుందరమ్మ :- యిలా యివ్వమ్మా.(Takes the child . she control her emotions) (సుజాత goes inside)

సుందరమ్మ మీరు ఏం చేస్తుంటారు బాబూ.

మూర్తి:-సినిమాలకి కథలు రాస్తుంటాను.

సుంద:- మీ స్వగ్రామం.

మూర్తి:- శాస్త్రి గారి వూరే.

సుంద:- మీ యింటి పేరు?...

మూర్తి :- (గ్రహించి) మాది వర్ణాంతర వివాహం.

సుంద:- ఓహో!

సుజాత:- (comes out)

సుంద:- (బిడ్డను యిచ్చి) వస్తానమ్మా.

సుజాత:- అప్పుడప్పుడూ వచ్చి పోతూండండి.

సుంద:-అలాగే (She goes out wipes her eyes with the source)

45.ధవళేశ్వరం-Street

Two Young men are walking alone the street. They access సీమంతం అండ్ శారద్వత,

1 young man: నమస్కారమండి!

సీమంతం: నమస్కారం! ఏమిటి విశేషాలు?

2. young man: మేము మొన్ననే మదరాసు వెళ్లి వచ్చాముండి! కేశవమూర్తిగారితో మా పత్రిక కోసం-interview చేసి వచ్చాము.

సీమంతం: ఎలా ఉన్నాడు మూర్తి?

young man: చాలా బాగా మాట్లాడారండి. అంత మంచి నవలలూ, కథలూ వ్రాసిన మనిషి - ముఖతః వ్రాస్తే ఎలా ఉంటారోనని చూద్దాం అని వెళ్లామండి. ఆయన గ్రంథాలకన్నా ఆయన ఎన్నో రెట్లు గొప్ప మనిషండి.

సీమంతం! ఒహో! అయితే ఏదో మస్కావేశాడు!

డబ్బు ఏమాత్రం యిచ్చాడు?

శార :- సినిమాలో ఏదైనా chance యిప్పిస్తానన్నాడా?-

The young man angrily look at then and go away. సీమంతం, శారద్వాత laugh at them.

46) కేశవమూర్తి ఇల్లు (మదరాసు) night

కేశవమూర్తి ఇంటి బయట కారు ఆగుతుంది. కారులోంచి మూర్తి దిగి, లోనికి పోతాడు. కారు వెళ్లిపోతుంది.

మూర్తి ఇంటిలోపలికి వెళ్లగానే-

ఎవరిదో దగ్గు వినిపిస్తుంది.! He goes into the room

గదిలో-

నరసయ్య మంచంమీద పడుకుని దగ్గుతుంటాడు.

సుజాత పక్కన కూర్చుని ఉంటుంది.

మూర్తి:- (ఆశ్చర్యంతో) యిదేమిటి? ఈయన ఎప్పుడొచ్చాడు?

సుజాత:- (ఆదుర్దాగా) ఒక గంటయిందండి! వచ్చి ఇంటిముందు పడిపోయాడు.

నరసయ్య: వచ్చారాబాబూ! రండి! (చేతులు చాస్తాడు)

మూర్తి: (దగ్గరకొచ్చి) (కంగారుగా) టాక్సీ తీసుకొస్తాను! తీసుకెళ్లి nursing Homeలో చేర్పిద్దాం.

సుజాత: నేనూ ఆమాటే అంటే వద్దంటున్నాడు.

నరసయ్య:- నాకేవైద్యం వద్దుబాబూ! మిమ్మల్ని చూడాలని, ప్రాణం కొట్టుకులాడింది. వచ్చాను, చూశాను, అంతేచాలు.

నా ప్రాణాలు మీ చేతుల్లో పోవాలని రాసిపెట్టి ఉంది.

అందుకే నా అదృష్టం నన్నిక్కడికి నెట్టుకొచ్చింది. (వాళ్ల ఇద్దరి చేతులూ తన గుండెమీద పెట్టుకుని కన్నుమూస్తాడు)

సుజాత: అయ్యో! (అని ఏడుస్తుంది)

flash backers

46 (a) - కేశవమూర్తి ఇల్లు మదరాసు, night

కేశవమూర్తి, easy chairలో కూర్చుని ఉంటాడు.

overoop on him సుజాత ఏడుపు, నిద్రలోనుంచి ఉలిక్కిపడి లేస్తాడు. అటూ ఇటూ చూస్తాడు.

లేచి light off చేసి bed roomలోకి వెళ్లి పండుకుంటాడు.

Cut to

47) Rly Station

-Train comesof stops on the platform

కరకటశాస్త్రి coming fast towards the station sees sujatha coming out of the station with her son and a suit case in hand.

శాస్త్రి: అమ్మా! అమా! సుజాతమ్మా! (coming to her) వస్తుంటే - జట్కా కింద ఒక కుర్రాడు పడ్డాడు! వాణ్ణి ఆసుపత్రిలో చేర్చి వచ్చేసరికి ఆలస్యమైంది! (ఆమె చేతిలో పెట్టి తీసుకుని - they walk to the jatka

సుజాత : బాగున్నారా శాస్త్రిగారూ!

శాస్త్రి: బాగున్నానమ్మా! - (కుర్రవాణ్ణి చూచి) అబ్బాయికి తాతగారి పేరు పెట్టారటగదా! చాలా సంతోషం! కేశవబాబుగారు బాగున్నారా?

సుజాత: బాగున్నారండి. (All get in to the jatka)

- As the Jatka is going on the road -

సుజాత: నాన్నకి ఎలా ఉంద?

శాస్త్రి: నాలుగు రోజుల్నుంచి మన స్పృహలో లేడమ్మా!"ప్రమాదం గడిచింది! ఇక ఫరవాలేద"ని ఇవాళే డాక్టరు గారు చెప్పారు.

సుజాత: నాకు సీమంతంగారు telegram ఇచ్చారు!

శాస్త్రి: నేనే ఇవ్వమన్నానమ్మా! తనివ్వకపోతే - నేనే ఇస్తానన్నాను. తప్పదనుకుని ఇచ్చాడు - కేశవబాబు రాలేదేమ్మా?

సుజాత: వస్తారు. ముందు నన్ను వెళ్లమని పంపారు. నేను వస్తున్నానని నాన్నకు తెలుసా?

శాస్త్రి: లేదమ్మా! వారికి స్పృహ తప్పిపోగానే గాభరాపడి నేనే ఇప్పించాను telegram!

సుజాత :- నేను వచ్చినందుకు కోపం తెచ్చుకోరు గదా?

శాస్త్రి :- తెచ్చుకుంటే మాత్రం తప్పేదేముందమ్మా? ఈ స్థితిలో ఆయన్ని మీరు చూడకపోతే ఇంకెవరు చూస్తారు.

Cut to

48. పరమేశ్వరశాస్త్రి ఇల్లు

ఇంటి ముందు సుజాత కాళ్లు కడుక్కొని - కొడుక్కి కూడా కాళ్లు కడుగుతోంది. Both move out

Cut to

పరమేశ్వర శాస్త్రి lying on the bed - unconscious. ప్రక్కన సీమంతం నిలబడి వుంటాడు. Every thing is silent. సుజాత కొడుకును ఎత్తుకుని మెల్లగా గదిలోకి వస్తుంది

నిలబడి - తండ్రిని - చూస్తుంది! ఆమె కళ్లు చెమ్మగిల్లుతాయ్ కరటక శాస్త్రి పక్కన వచ్చి నిలబడతాడు. సుజాత దుఃఖం ఆపుకుంటుంది.

Boy : - ఎవరు?

సుజాత :- తాత !

Boy : - అంటే -

సుజాత :-మా నాన్న!

Boy :- అలా వున్నాడేం? మీ నాన్న కంటే మానాన్న బాగున్నాడు! (సీమంతం కరాటక శాస్త్రి నవ్వు ఆపుకుంటారు.)

49. సీమంతం ఇల్లు :- ముందు గది

శార రాధారమణ హడావుడిగా వస్తారు. సీమంతా ! సీమంత!

సీమంతా : (లోపల నుంచి ముందుగలదిలోకి వస్తాడు)

శార : సుజాత వచ్చిందటగా!

సీమంత : అవును, వచ్చింది?....

రాధారమణ: ఆస్తిరాయించుకోవడానికే వచ్చి వుంటుంది!

శార: మరి వెంట మూర్తి రాలేదేం?

సీమంతా:వాడెందుకు వస్తాడు అంత తెలివితక్కువ వాడా? తన మొఖం చూస్తే ఆ ముసలాడు ఎక్కడ ఎగిరి పడతాడో ఎక్కడ కథ అడ్డం తిరుగుతుందోనని పెళ్లాన్ని పంపాడు!

రాధారమణ : అవును, ఎంత చెడ్డా కూతురు గదా! ముసలాడు మెత్తబడతాడేమో!

సీమంతా: నేను లేనూ ఆ ముసలాడి ఆస్తి వాళ్లకి చిల్లిగవ్వ దక్కనిస్తే నన్నీ పేరుతో పిలవద్దు! (He moves out followed by the two times)

Cut to

50. పరమేశ్వర శాస్త్రిగారి ఇల్లు - గది

పరమేశ్వర శాస్త్రి మంచం మీద పడుకుని వుంటాడు. పక్కన సుజాత కరాటక శాస్త్రి నిలబడి వుంటారు.

పరమేశ్వర శాస్త్రి మెల్లిగా కళ్లు తెరచి చూస్తాడు.

సుజాత (మెల్లిగా) ఎలా వుంది నాన్నా? పరమేశ్వరశాస్త్రి కనుబొమ్మలు చిట్లించి ముఖం రెండో పక్కకు తిప్పుకుంటాడు.

సుజాత కరాటక శాస్త్రి ఒకరి ముఖాలు ఒకరు చూచుకుంటారు.

51. పరమేశ్వర శాస్త్రి ఇల్లు - గది

కరాటక శాస్త్రి మందు ownce glass లో పొడి మందు మంచినీళ్లు తీసుకుని పరమేశ్వర శాస్త్రి వద్దకు వెళ్లి మందు ఇస్తాడు.

మంచం పక్కన సీమంతం కూర్చుని వుంటాడు. పరమేశ్వర శాస్త్రి మందు గ్లాసు పట్టుకుని.

పరమేశ్వరశాస్త్రి : (కరాటక శాస్త్రితో) ఆస్తి కొరకు వచ్చినదేమో! వారికి సూదిమొన మోపినంతైన ఈయి (మందు తాగుతాడు)

కరటక : ఇచ్చినా వారికక్కరలేదు !

పరమే : (ఆతురతగా) ఏమి ?

కరాటక : వాళ్లకి కావలసినంత వారు సంపాయించుకుంటున్నారు (మందు గ్లాసు తీసుకుని మంచినీళ్లు ఇస్తూ)ఒకరి మీద ఆధారపడవలసిన కర్మ వారికేం పట్టలేదు!

ప. శాస్త్రి: అంత విరగబడి సంపాదించుచుండెనా ఏమి?

క. శాస్త్రి: ఏం సంపాయించక! నెల నెలా జీతం వస్తుంది. ఆయన గారి పుస్తకాల మీద కొంత డబ్బు వస్తుంది! ఇంకేం కావాలి!

సీమంతా: ఎంత సంపాయిస్తే మాత్రం డబ్బు చేదాఏమిటి? (కరాటక శాస్త్రి అతని వంక కొరకొరా చూస్తాడు)

52. పరమేశ్వర శాస్త్రి ఇల్లు - గది

గది బయట కరాటక శాస్త్రి కుర్రవాణ్ణి దింపి తాతగారి గదిలోకి వెళ్లమని సైగచేసి పంపుతాడు.

కుర్రవాడు గదిలోకి వస్తాడు. నేరుగా వెళ్లి- పరమేశ్వర శాస్త్రి గారి మంచం ఎక్కి కూర్చుంటాడు.

పరమేశ్వర శాస్త్రిర కుర్రవాణ్ణి చూడగానే అదోరకంగా ఇబ్బంది పడతాడు ! ఒకరి ముఖం ఒకరు చూచుకుంటారు. కరాటక శాస్త్రి తలుపు చాటు నుంచి వింటుంటాడు.

Boy : నీ పేరు ఏంటి?

శాస్త్రి : నన్ను పరమేశ్వర శాస్త్రియని పిలుతురు.

Boy : అది నా పేరు! నువ్వు నా పేరు దొంగిలించావు!

శాస్త్రి : నీ పేరెయ్యది

Boy : పరమేశ్వర శాస్త్రి!

శాస్త్రి : ఆ పేరు నాయది బాలకా! నీవే దొంగిలించితివి.

Boy : (కోపంగా ఎగబడి) నువ్వే దొంగిలించావు! అని ఆయన గడ్డం పట్టుకుని పీకుతాడు.

శాస్త్రి : విడువుము, విడువుము (struggles)

కరాటక శాస్త్రి గబగబ వెళ్లి విడిపిస్తాడు!

పర శాస్త్రి : ఈ కుర్రకుంకను నీవే నా మీద కు పంపితివి.

(Sujatha Comes and sees from the next room and with)

కరట : ఏం జరిగింది? ఏమీ ఎరుగనట్టు (పిల్లవాణ్ణి ఎత్తుకుంటాడు)

పర : ఇంకనేమీ జరుగువలె! వీడు నా గడ్డముంబీకెను!

కరాటక : (to the boy) తప్పు కదా బాబూ! తాతగారి

మీసాలుపీకాలి గానీ గడ్డం పీకుతారా!

(అంటూ పిల్లవాడిని తీసుకుపోతాడు)

Next room

సుజాత : కుర్రవాణ్ణి ఆయన దగ్గరికి ఎందుకు వెళ్లనిచ్చారు? ఆయనకి కోపం వచ్చినట్టుంది.

కరాటక : అదంతా పైపై కోపమేనమ్మా! లోపల ఇష్టమే!

53. పరమేశ్వర శాస్త్రి ఇల్లు గది

పరమేశ్వర శాస్త్రి పడక కుర్చీలో కూర్చుని వుంటారు. క్రింద చాపమీద సీమంతం, శారద్వతుడు, రాధారమణి కూర్చుని వుంటారు.

సీమంతం: మన వూర్లో ఒక సంస్కృత పాఠశాల చాలా అవసరం

శారద్వత : తమరొక 'ట్రస్టు' ఏర్పాటు చేసి ఆ ట్రస్టు కింద సంస్కృత పాఠశాల ఏర్పాటు చేస్తేబాగుంటుంది.

అందులో వేదాధ్యయం, వ్యాకరణ మీమాంస మొదలైనవి బోధిస్తే మన భారతీయ సంస్కృతిని పునరుద్ధరించినట్లవుతుంది.

రాధారమణి : అటువంటి మహాత్కార్యం తమబోంట్లు తప్ప యితరులకు సాధ్యం కాదు.

సీమంతం: తమపేరు శాశ్వతంగా నిలిచిపోతుంది.

శారద: ఆ పాఠశాలలో తమ కాంస్యవిగ్ర, ఒకటిప్రతిష్ఠింపచేయింప మని మనవి !(పరమేశ్వర శాస్త్రి గంభీరంగా అప్పుడప్పుడు తలపంకిస్తూంటాడు)

(Karataka Shastri goes out of the room with in a huff)

53.a Interior room

సుజాత is there coming the of hall of her son

సుజాత : ఎవరు నాన్నగారితో మాట్లాడుతున్నారు

శాస్త్రి : ఇంకెవరు ఆ రాబందులు, గుంటనక్కలు

సుజాత : గ్రహించి నవ్వి ఏమిటట విషయం ?

శాస్త్రి: నాన్నగారి ఆస్తిపాస్తులన్నీ ఒక ట్రస్టుకు అప్పగించి ఆ ట్రస్టు కింద ఒక సంస్కృత పాఠశాల స్థాపించి భారతీయ సంస్కృతి పునరుద్ధరింపచేయాలట

సుజాత : విని (becames thoughtul & serious)

54. Street

కరాటక శాస్త్రి బజారు నుంచి కాయగూరలు తెస్తుంటాడు. సీమంతం ఎదురొతాడు.

కరాటక శాస్త్రి : బాబూ నాకు తెలియక అడుగుతాను, మాబాబు గారు స్థాపించే సంస్కృత పాఠశాలకు ట్రస్టీలు తమరేనా

సీమంతం : ఏం అలాగడుగుతున్నావు

కర : అబ్బే, ఏం లేదు మా బాబుగారిచ్చే డబ్బు తమరైతే చక్కగా చాకచక్యంగా చప్పుడు కాకుండా స్వాహా చేయగలరని!

సీమంతం :(కోపంగా) నాకు తెలుసు మీరంతా ఆ ఆస్తి కేశవమూర్తికి కట్టబెట్టాలని చూస్తున్నారు, నా కంఠంలో ప్రాణం వుండగా వాళ్లకి చిల్లిగవ్వ ముట్టనివ్వను.

శాస్త్రి : పోనీ మీ ప్రాణం పోయిన తర్వాత ముడుతుంది లేండి

సీమంతం : ఏమన్నావ్ ?

శాస్త్రి : నక్క నోట్లో మట్టిగొట్టిన ఆ ముసలాయనకు మీ నోట్లో మట్టికొట్టడం ఒక లెక్కా?

సీమంతం : హు! (అని విసురుగా వెళ్లిపోతాడు)

55. కేశవమూర్తి ఇల్లు (మద్రాసు)

కేశవమూర్తి కూర్చుని Aravindas book చదువు తుంటాడు.

సుందరమ్మ వస్తుంది.

కేశవమూర్తి తలపైకెత్తిచూచి

కేశవమూర్తి : సుందరమ్మగారా రండి!

సుందరమ్మ: అమ్మాయివుందా లోపల !

కేశవ : లేదండీ ఆమె నాన్నగారికి సుస్తీగా వుందని Telegramవస్తే వెళ్లింది

సుందరమ్మ : (shastri taken a book) సుస్తీఅంటే ప్రమాదం ఏమీ లేదు గదా

కేశవ : చెప్పలేం ఈమె వెళ్లేటప్పటికి ఆయనకి స్పృహ లేదట ఆ తర్వాత కళ్లు తెరచి కాస్త మాట్లాడుతున్నారట. నిన్ననే ఉత్తరం వచ్చింది. ఆయన పత్యం పెట్టే దాకా అక్కడే వుంటానని రాసింది!

సుందరమ్మ :- (Suppressing her anxiety & concern)

సరే! వస్తాను బాబూ. (goes away)

56. పరమేశ్వర శాస్త్రి ఇల్లు

పరమేశ్వర శాసత్రి మనుమడు

ఆయన easy Chair లో కూర్చుంటే అతను పక్కనే నిలబడి వుంటాడు.

కుర్రవాడు: మా ఇంటికి వస్తావా?

శాస్త్రి : వచ్చిన నేమి పెట్టెదవు?

కుర్రవాడు :గోంగూర పచ్చడి!

శాస్త్రి: (నవ్వు ఆపుకుంటూ) మీరెల్లకాలములందునూ అదియే భుజించెదరా!

కుర్ర: నేనూ మా అమ్మ నాన్న కూరలు తింటాం! మీకు గోంగూర పచ్చడి పెడతాం!

శాస్త్రి :(నవ్వు ఆపుకుంటా అప్పుడే లొనికి వచ్చిన కరటక శాస్త్రితో) వింటివా వీని వదరు బోతు మాటలు

కరటక: అందులో తప్పేముందు మీకు గోంగూరు పచ్చడి ఇష్టమని ఎలా గ్రహించాడో గ్రహించాడు.

శాస్త్రి: looking at the boy

57. పరమేశ్వర శాస్త్రి ఇల్లు

Open on the three treind star -

సీమంతం : సంస్కృత కళాశాలకు ట్రస్టు deed వ్రాయడం మంచిదని మా అందరి అభిప్రాయం.

శాస్త్రి : నేనునూ ఆ విషయమే తీవ్రముగనాలోచించుచుంటిని నా ఆస్తి దుర్వినియోగం కాకుండా తగు కట్టుదిట్టములు చేయవలయుననియే సంకల్పించితిని !

నేడో రేపో న్యాయవాదిని పిలిపించి ఏ తాత్పర్యలో నెరవేర్చగలను.

రాధారమణ: చాలా సంతోషం

సీమంతా: మీ పేరు ఆ చంద్ర తారార్కం నిలిచిపోతుంది!

ముగ్గురు: సెలవు తీసుకుంటాం (They go away happily)

Cut to

a. Room

కరాటక శాస్త్రి Comes huirriedly to sujatha

కరాటక: అమ్మా! నాన్నగారు మిమ్మల్ని ఎందుకో రమ్మంటున్నారు.

సుజాత :(Surprise) నన్నా

కరాటక: అవును,

సుజాత: (పైట సర్దుకుని ఆదుర్దాగా వెళుతుంది)

b. పరమేశ్వర శాస్త్రి గది

సుజాత వస్తుంది,

సుజాత: ఎందుకో రమ్మన్నారట

శాస్త్రి: (గంభీరంగా ఆమె వైపు చూచి తలతిప్పి) నేను నా ఆస్తియావత్తు సంస్కృత కళాశాల స్థాపనకు వ్రాయుదమని నిశ్చయించుకుంటిని!

సుజాత: అది మీ ఆస్థి! ఏ విధంగా సద్వినియోగపడుతుందనుకుంటే అలా చెయ్యండి. మీరేం చేసినా మాకు సంతోషమే! (She waits for his further talk he want to say anything. She slowly goes inside)

58. పరమేశ్వర శాస్త్రి ఇల్లు Exterior & Interior

ఇంటి ముందు జట్కా ఆగుతుంది. Advocate ఇంటిముందు చూసిదిగి లోనికి వెళడాడు.

Cut to

Interior

Advocate comes into the room

Advocate : నమస్కారం!

పరమేశ్వర శాస్త్రి : రండి (Advocate sits)

పర: కరటక శాస్త్రీ!(He comes) ఈ తలుపులూ, గవాక్షములు మూసివేయుము, నేను ఈ న్యాయవాది గారితో కొన్నిరహస్యములు మాటలాడవలె!

ఎవరినీ లోనికి రానీయకుము !

కరట: (కాస్తకోపంగా) చిత్తం!

పర:నీవు కూడా రాకుము !

కరట: (నిష్ఠూరంగా) చిత్తం, (Closs the doors and window with a bary) and goes in)

Room

కరటక శాస్త్రి విసురుగా వాస్తాడు.

సుజాత : ఏమిటి శాస్త్రిగారూ!

కరాట: ఏమున్నది! వాకిళ్లు, గవాక్షములు బంధించమన్నారు. బంధించినాను, ఎవరూ లోనికి రాకూడదట! గాలి కూడా రాకూడదట!

సుజాత: ప్లీడరు గారు వచ్చినట్టున్నారు.

కర:- అవును వయసు పైబడిన కొద్ది యీయనకు మతి గూడ పోయింది. ఆ రాబందులు గుంట నక్కలు యిచ్చకపు కబుర్లకు పొంగిపోయి ఆస్తి అంతా సంస్కృత పాఠశాలకి వ్రాసేస్తున్నారు.

సుజాత:- రాసుకో నివ్వండి. ఆది ఆయన ఆస్తి.

కర:- అయితే మటుకు ఏమిటమ్మా ఈ అన్యాయం.

కన్నబిడ్డకన్నా మిన్నగా పెంచారేమిమ్మల్ని. మీరు ఏం అపకారం చేశారని.

అమ్మా మీరు క్షమించినా ఈ అన్యాయాన్ని ఆ దేవుడు కూడా క్షమించడు.

(He goes in anxity)

సుజాత :- (గంభీరంగా చూస్తుంది)

59) పరమేశ్వర శాస్త్రి యిల్లు

సీమంతం, శారద్వత, రాధారమణ ముగ్గురూ లోనికి వచ్చి శాస్త్రి గారికి నమస్కరించి

సీమంతం:- సంస్కృత పాఠశాలకు ఆస్తి యావత్తు ట్రస్టుడీడ్ వ్రాసి రిజిస్టరు చేశారని విన్నాం.

శారద్వాత:- మీకూ మా ప్రశంసలు ఎలా తెలుపుకోవాలో.

(అని సాష్టాంగ నమస్కారాలు చేస్తారు ముగ్గురూ.)

పరమేశ్వర శాస్త్రి ఏమీ మాట్లాడకుండా తలవూపి వూరుకుంటాడు.

60. పరమేశ్వర శాస్త్రి యిల్లు

సుజాత యింట్లో పని చేసుకుంటూ వుంటుంది. పనిమనిషి వచ్చి "అమ్మా మీకోసం ఎవరో వచ్చారు" సుజాత goes with the hall పురూరవ & her wife seated there

సుజాను చూడగానే వారు లేస్తారు.

భార్య:- కులాసాగా ఉన్నారమ్మా

సుజా :- కులాసాగానే వున్నామండి (ఆమె చూపుల్లో వాళ్ళని గుర్తించలేదని తెలిసి)

పురు:- మేము గుర్తున్నామాండి? నాపేరు పురూరవుడు. కేశవమూర్తి స్నేహితుణ్ణి.

సుజాత:- అవునవును గుర్తొచ్చింది.

భార్య:- మీరు మదరాసు నుంచి వచ్చారని తెలిసి చూసిపోదామని వచ్చాం.

పురు:- నన్ను మంచి మార్గానికి మళ్ళించి నా కళ్ళు తెరిపించింది కేశవమూర్తేనమ్మా . అతని రుణం ఈ జన్మలో తీర్చుకోలేను.

భార్య:- మా కాపురం నిలబెట్టింది అన్నగారే నమ్మా. ఈ వూరునుంచి వెళ్ళిపోయి మావూళ్లో వుంటున్నాం.

నేను మిషన్ కుట్టి కాస్తో కూస్తో సంపాయిస్తున్నాను.

ఈయన చిన్న పుస్తకాల షాపు పెట్టి పుస్తకాలు, పత్రికలు అమ్ముతారు.

పురు:- కేశవమూర్తి కొత్త పుస్తకం వచ్చిందంటే వెంటనే వెళ్లి కొనుక్కొస్తాను. యిద్దరం పోటీలు పడి చదువుతాం.

సుజాత:- చాలా సంతోషం.

61) కేశవమూర్తి యిల్లు

కేశవమూర్తి reading a book

" Sir Telegram"

కేశవమూర్తి opens the telegram and read. He is stunned.

పనిమనిషి:- ఏంటయ్యగారూ

శాస్త్రి:- మామయ్య గారికి Seriousగా వుందట వెంటనే రమ్మని అమ్మగారు telegram యిచ్చారు. (He goes in)

Cut to

62) పరమేశ్వర శాస్త్రి యిల్లు

హాల్లో చాలామంది జనం మూగి ఉంటారు.

సుజాత బయటికి వస్తుంది.

మూర్తి చుట్టూ తిరిగి ఇంటి వైపు వస్తుంటారు.

సుజాత గబగబా మూర్తికి ఎదురు వెళ్ళుతుంది.

మూర్తి :- ఎలా వుంది?

సుజాత:- డాక్టరు లాభం లేదని చెప్పాడు (దుఃఖం ఆపుకుంటూ)

తగ్గిపోయిందిగదా అనుకున్నాం.

మళ్లీ ఉన్నట్టుండి ముంచుకొచ్చింది. (ఏడుస్తుంది)

మూర్తి:- (pats her and moves forward)

(పురూరవుడు అతని భార్యను చూచి) మీరెప్పుడు వచ్చారు?

పురు:- మేము వచ్చి రెండు రోజులయింది.

(మూర్తి goes into the house - followed by సుజాత)

Interior

పరమేశ్వర శాస్త్రి is unconscious - closing his eyes కరటక శాస్త్రి, సీమంతం చెరోపక్కన వున్నారు.

మూర్తి, సుజాత గదిలోపలికి వచ్చారు.

సీమంతం:-రాదలుచుకున్న వాడివి కొంచెం ముందువస్తే కాక పోయిందా?

మూర్తి ignores him and goes to శాస్త్రి

కర:- (పరమేశ్వర శాస్త్రి చెవి దగ్గరగా) కేశవమూర్తి గారు వచ్చారండీ

(No response, All are silent and anxious)

కర:- (మళ్ళీ) ఒకసారి చూడండి. మీ అల్లుడు గారు వచ్చారు. (Still no response)

కేశవమూర్తిగారు, మీ అల్లుడు గారు

పర:- (Slowly opens his eyes and look at కేశవమూర్తి and tries to smile. suddenly his head falls to a side and eyes close.

కర:-(Shocked) అయిపోయింది.

(సుజాత మూర్తి రొమ్ముల మీద ముఖం దాచుకుని వల వల ఏడుస్తుంది.)

63) Street

పరమేశ్వర శాస్త్రి శవాన్ని వీధిలో వూరేగిస్తూ తీసుకెళుతుంటారు. శవం మీద పూలు చల్లి ఉంటయ్.

Preocession మొదట్లో సీమంతం, శారద్వత, రాధా రమణ నడుస్తుంటారు. మరి కొందరు వెంట వెళుతుంటారు. కరటక శాస్త్రి కేశవమూర్తి, పురూరవుడు వెనుక నడిచి వెళుతుంటారు.

(or)

చితిమంటలు రేగుతుంటాయి.

సీమంతం, శారద్వత, రాధారమణ - ఒక ప్రక్క నిలబడి విచారంగా చూస్తుంటారు.

మరో ప్రక్క కేశవమూర్తి పురూరవుడు , కరటక శాస్త్రినిలబడి చూస్తుంటారు. మరి కొందరు పౌరులు వెనక నిలబడి చూస్తుంటారు.

64) బహిరంగ సభ Either in the open in a public hall

వేదిక మీద - పరమేశ్వరశాస్త్రిగారి చిత్రపటానికి పూలమాలవేసి వుంటుంది

కుర్చీలో జనం కూర్చుని ఉంటారు. కేశవమూర్తి, పురూరవ, కరటక శాస్త్రి వెనక వరసలో కూర్చుని వుంటారు.

Open సీమంతం speaking

సీమంతం :- మహాజనులారా ఈ సంతాపసభ ఎందుకు ఏర్పాటు చేశామో మీకందరికీ తెలుసు.

దివంగతులైన పండిత పమేశ్వర శాస్త్రిగారు - పరమ నిష్ఠాగరిష్టుడు త్యాగమూర్తి. సత్యసంధుడు

వారి యావదాస్థి సంస్కృతకళాశాల స్థాపనార్థం వ్రాసి యివ్వడం వారి ఆదర్శ జీవితానికి, త్యాగ బుద్ధికి ప్రత్యక్ష నిదర్శనం.

(Reaction of the audience listening silently)

రాధా:- వారి స్మృతి చిహ్నంగా - వారు జన్మించిన యీ పట్టణంలో వారి శిలావిగ్రహం స్థాపించాలని సంల్పించాం. అందుకు గాను త్వరలోనే మేము చందాల నిమిత్తం మీద గ్గరకు రాబోతున్నాం. మీరంతా ఉదారంగా విరాళాలిచ్చి మా ఘనతర సంకల్పాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాను.

ఒక ప్రేక్షకుడు :-(కరటక శాస్త్రీ అందులో మీ కమీషన్ ఎంత?)

శార:- బ్రతికినన్నాళ్ళు ఆయన వంక కన్నెత్తిఅయినాచూడనివాళ్ళు కొందరు ఆయన మరణ సమయానికి వచ్చి. ఆయన ఆస్తిని కాజెయ్యడానికి ప్రయత్నించారు.

(పురూరవుడు కోపంగా లేవబోతే కేశవమూర్తి వారిస్తాడు)

అట్టివారి చర్యలను పరమేశ్వర శాస్త్రిగారు విజయవంతంగా ఎదుర్కోగలిగినందుకు వారిని మనసారా అభినందిస్తున్నాను.

పురూ:- సజ్జలు (కేశవమూర్తి మళ్ళీ వారిస్తాడు.)

65) పరమేశ్వర శాస్త్రి యిల్లు

హాల్లో ప్లీడరుగారు కూర్చుని వుంటారు. కేశవమూర్తి కరటక శాస్త్రి ఉంటారు. సుజాత ఒక ప్రక్క నిలబడి వుంటారు.

సీమంతం, శారద్వతుడు, రాధారమణి లోనికి వస్తారు.

ప్లీడరు:- రండి, రండి.

సీతారాం:- ఎందుకు మ్మల్ని రమ్మనికబురు చేశారు?

ప్లీడరు:- పరమేశ్వర శాస్త్రి గారి వీలునామా రిజిస్టరు చేయించి నాదగ్గర వుంచమని ఇచ్చారు.

వారి మరణానంతరం మీ అందరినీ పిలిపించి మీఅందరి సమక్షంలో వీలునామాలోని విషయాలు మీకు చెప్పవలసిందిగా వారి కోరిక.

సీతారాం:-(చిరునవ్వుతో) వీలునామాలోని విషయాలు మీరు చెప్పకముందే మాకు తెలుసు.

శార:- మా సూచనలను మన్నించి ఆస్తి యావత్తు - సంస్కృత పాఠశాలకు ట్రస్టుడీడ్ద్వారా వ్రాస్తారని మాకు ముందే తెలుసు.

రాధా:- కాకపోతే మా ముగ్గురిలో పాఠశాలకు ప్రిన్సిపాల్ ఎవరు? - సెక్రెటరీ ఎవరు? కోశాధికారి ఎవరు? అన్న వివరాలే తెలియవు.

అవి మాత్రం చెబితే విని సంతోషిస్తాం.

ప్లీడరు:- మీకు ఆశాభంగం కలిగిస్తున్నందుకు నాకు చాలా విచారంగా వుంది.

పరమేశ్వర శాస్త్రి గారు - తన ఆస్తి యావత్తు - తన పెంపుడు కుమార్తె సుజాత భర్త గారయిన కేశవమూర్తి పేర వ్రాసి దస్తావేజు రిజిస్టరు చేశారు.

యిదుగో చూడండి (Opening into సీమంతం who Shocked

(Reaction and surprise కేశవమూర్తి, కరటకశాస్త్రి & సుజాత They look at each other

సీతారాం:- hurried goes through it

శార:- (లాక్కుని చూస్తాడు)

రాధా:- (దానిని లాక్కుని చదువుతాడు)

(ఒకరి చేతిలోది ఒకరు లాక్కొని చదువుతుంటే - కరటక శాస్త్రి పకపక నవ్వుతాడు)

సీమంతం:- ఈ దస్తావేజు - అబద్ధం

శార:- ఇదంతా మోసం ఫోర్జరీ.

ప్లీడరు:- సాక్షి సంతకాలు చూడండి

ఒకటి మునిసిపల్ Chairman గారిది

రెండోది మన M.L.Aగారిది.

సీమంతం, శారద్వత - కేశవమూర్తి వంక చూస్తారు.

అతను గంభీరంగా వుంటాడు.

కర:- యిన్ని ఏళ్ళ నుంచి వారివద్ద పని చేస్తున్నాను గాని మా శాస్త్రి గారు యింత హాస్య చక్రవర్తులని నాకు తెలియనే తెలియదు.

సీమంతం:- ఈ విల్లు Forgery అని కోర్టులో కేసు వేస్తాను. రండి.(సీమంతం movesago - with రాధారమణ and శారద్వత)

ప్లీడరు:- ఆగండి., ఆగండి(They stops and look back)

పరమేశ్వరశాస్త్రి గారు - ఈ వీలునామాతో పాటు నాకొక Sealed cover యిచ్చారు.(Shows it) యిది మీ అందరి ముందు చించి యిందులోని వుత్తరం మీ అందరి ముందు చదవాలని వారి ఉద్దేశం.

(Tears the cover and taken out the letter and read) (All anxiously listen)

Voice of పరమేశ్వర శాస్త్రి "పరమేశ్వరశాస్త్రి - చిరంజీవి కేశవమూర్తి ని ఆశీర్వదించి వ్రాయి విశేషార్ధములు.

(All are surprise and look at each other)

ఈ వుత్తరంబును నీముందున్నూ, సీమంతం మొదలగు వారి సమక్షమున చదువవలసినదిగా ప్లీడరు గారిని కోరియుంటిని.

తద్విధముగనే జరుగగలదని భావించుచుంటిని.

నేను సుజాతను దత్త పుత్రికగా స్వీకరించిన యుదంతము మీరెరింగినదే. కాని అందులకు గల కారణము మీకు తెలిసి యుండకపోవును. ఇప్పుడు విశదపరచెదను.

ఒకానొకప్పుడు నా వద్ద సుందరమ్మయను నామము గలిగిన ఒక వితంతువు వంటగత్తెగ నుండెడిది. ఆమె సద్వంశ సంజాయే.

స్వతంత్ర బుద్ధి కలిగిన దగుటంచేసి ఒకరి పంచన బ్రతుకుట కిచట్టగించక నావద్ద వంటగత్తెగ చేరినది.

ఆమె నన్ను సమస్త నేత్రముల కనిపెట్టి యుండెడిది. ఆమె యెడల నాకుని నిష్కల్మషభావమే ప్రబలు చుండెడిది.

కాని ఒకపరి నేను కాళిదాసు విరచిత మేఘసందేశమును పఠించునెడ.

నామనస్సు అందలి యక్షుని వలె విరహభావమునకు లోనైనది.

అట్టితరి ఏదియోపని యుండి సుందరమ్మ నాగదిం ప్రవేశించినది.

అప్పుడు నన్నే కుటిలభావము ఆవహించినదో నా మనసు చలించినది.

ఆమె ఎంత బ్రతిమాలి వారించినను నేను విననైతిని.

నా కాలుజారినది.

ఆమె జీవితం దుఖః భాజనమైనది. పైగానామె గర్భము ధరించినదని నాకు తెలియ వచ్చినది. నేనామెను వివాహమాడ నిశ్చయించుకొంటిని.

విధి అనుల్లంఘనీయముగదా.

నాసంకల్పము ఆమెకు నివేదించులోపలనే ఆమెనన్ను వీడి వెడలి పోయినది.

ఎచటికి వెడలినదో ఏమై పో యినదో తెలియదాయెను.

కల్మషబుద్ది నన్ను రాక్షసరూపం బున వేధింప జొచ్చినది.

జీవితముపై విరక్తి కలిగినది.

ఆత్మహత్య మహాపాతకంబని శాస్త్రములు ఘోషించుచున్నవే. ఆపని చేయసాహసించలేకపోయితిని.

కాలచక్రము తిరిగి పోవుచున్నది.

నాలుగైదు సంవత్సరములు గడచినవి.

అట్టితరి సోమేశ్వరశాస్త్రి తన పాఠశాలకు ఆహ్వానించెను. ఉపన్యసించుటకు అటకేగితిని.

Show the Picture

అచటసుజాతను గాంచితిని.

సుజాతను చూడగనే నాకు సుందరమ్మ నా స్మృతి పథంబున గోచరించినది. ఆమె పోలికలు సుజాత యందు జూచితిని. అనాథ బాలికయని తెలుకొంటిని. ఆమెను నాదత్త పుత్రికగా స్వీకరించితిని.

Sujatha reaction.

నా సుందరమ్మ ఏమాయెనో ఆమెకు పుత్రిక కలిగుయున్న సుజాత ప్రాయముదే అయి వుండెడిది.

కాలము గడచిన కొలది సుందరమ్మకు నేనుగావించిన మహదపచారము - నన్ను తరిమి తరిమి పీడింపజొచ్చినది.

Reaction of మూర్తి & సుజాత

సుజాతపై నాకు మమకారము హెచ్చినది. కాని అన్యకులస్థుడైన నిన్ను వివాహమాడినందుకు నా ఆగ్రహము మిన్ను ముట్టినది.

మిమ్ములను యింటి నుండి తరిమి వైచి ఘోరోపచారము గావించితిని.

In a composite not-show సీమంతం & group slowly shifting one of room

నేడు నామనస్సును ఒకే ఒక దిగులు పీడించుచున్నది. సుందరమ్మను మరల చూడలేక పోతినే అనునదే నా దిగులు.

ఆమెకనుపించిన క్షమించవలసినదిగా ప్రార్థించవలెనని యున్నది.

సుజాత మన బిడ్డయేనా అని అడుగ వలెనని యున్నది.

కేశవ మూర్తి, సుజాత, కరటక శాస్త్రి నిశ్చేష్టులై వింటుంటారు.

ఒక వేళ సుందరమ్మ దైవవశమున మీకు కనిపించిన నా పక్షమువ క్షమాపణ చెప్పగలరు. సుజాత మాబిడ్డయేనా అని అడుగగలరు. యింతకంటే నేను చెప్ప గలిగినది లేదు.

కేశవమూర్తి, సుజాత, కరటక శాస్త్రి నిశ్చేష్టులై వింటుంటారు.

By this time sujatha. tears an rolling down her cheeks

కేశవమూర్తి:- (సుజాతతో) సుందరమ్మగారు మదరాసులో మనింటికి రెండుమూడు సార్లు వచ్చింది. జ్ఞాపకం వుందా?

సుజాత:- అవును (ఏడుస్తూ) ఆమే మా అమ్మ

(Sound of a jutka is heard from outside)

సుజాత & కేశవమూర్తి look that side

Cut to

రోడ్డుమీద సుందరమ్మ జట్కాలోంచి దిగుతుంది.

As she is coming towards th house

సుజాత runs to her and hugs her calling

"అమ్మా!"

సుందరమ్మ:- "సుజా"

As the mother and daughter have each other

కొడుకున్ను ఎత్తుకున్న మూర్తి, కరటక శాస్త్రి పురూరవ అతని భార్య, ప్లీడరు గారు ఆనందంతో చూస్తూ నిలబడతారు.

తల్లీ కూతుళ్ళ మీద

శుభం.

